ANDHRA BHOOMI Phone: Editorial — 74063
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Reg. R. 369

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-80	3-65	4-45

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 జనవరి 1 నుంచి

క్యాబినెట్	25×9 సెం.మీ. వరకు	సెం.మీ. 15 6-00
కాంట్రాక్టు	250 సెం.మీ. 12 నెలలకు	„ 3-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు, కంపెనీ ఆర్థికసమాచారాలు		సెం.మీ. 4-00 (నర్ లాగ్ అదనం)

వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

111774

నంపుటి 7 : సంచిక 301 * సికిందరాబాద్ 8-8-1967 మంగళవారం * 6 పేజీలు : 10 పైసలు

నాగార్జునసాగర్ గేట్ల నిర్మాణంపై ప్రధాని వైఖరిపట్ల అసంతృప్తి

రాష్ట్ర ప్రభుత్వ వాదానికి ఇతోధిక ప్రచారావశ్యకత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7

మొన్న ప్రధానితోను, కొన్ని రోజులక్రితం ఉపప్రధానితోను జరిపిన చర్చలవల్ల నాగార్జునసాగర్ కు అదనపు ఆర్థికసహాయం లభించగలదన్న ఆశ ఇక్కడి అధికార వర్గాలలో అంకురించినప్పటికీ, ఆనకట్టపై గేట్లను స్థాపించే విషయమై ప్రధాని తటస్థ వైఖరి అధికార వర్గాలకూ అనధికార వర్గాలకూ నైతం నిరుత్సాహాన్ని కలిగించినది.

పొరుగురాష్ట్రాలకు మన రాష్ట్రప్రభుత్వం ఆహార ధాన్యాలను సరఫరా చేస్తున్న విధానాన్ని ప్రధాని బహిరంగంగా విమర్శించడం తనిరుత్సాహాన్ని ఇనుమడింప జేసినది.

పోతే ధాన్యం సరఫరా విషయంలో కాని, ఆనకట్టపై గేట్లను అమర్చవలసిన అవశ్యకత విషయంలో కాని ఇతర రాష్ట్రాల ప్రజలకు పరిస్థితిని వివరించి చెప్పడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నమూ చేయలేదనే అనాలి.

ఈ లోపాన్ని పూరించడానికి ఇప్పుడు కొంత ప్రయత్నం జరుగుతున్నది. రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు ఢిల్లీ యాత్రలో అంతర్యం ఇదే. తరుగు రాష్ట్రాలకు ప్రత్యేకించి కేరళకు ఆహారధాన్యాలను సేకరించి పంపడంలో రాష్ట్రప్రభుత్వం సవాయి నిరాకరణ విధానాన్ని అవలంబిస్తున్నదని ఢిల్లీలో కనీసం అధికార వర్గాలలోనైనా ఒక భావం ఉన్నది. శ్రీ వి. బి. రాజు ఇప్పుడు నిజ పరిస్థితిని వివరించి ఈ దురభిప్రాయాన్ని తొలగించడానికి యత్నిస్తారు. శ్రీ రాజు ఢిల్లీలో పత్రికాగోష్ఠికూడా జరిపి, రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయడానికి అంగీకరించిన ఐదు లక్షల టన్నుల బియ్యంలో నుండి ఇతర రాష్ట్రాలకు మూడింట రెండు వంతులు సరఫరా చేసినదని రవీపంట రాగానే తక్కిన ధాన్యాన్ని కూడా సరఫరా చేస్తుందని చెబుతారు.

అంతేకాక ఆంధ్రప్రదేశ్ బియ్యం విషయంలో మిగులు రాష్ట్రమని చేరు ఉన్నప్పటికీ రాష్ట్రంలోనే నల్లగొండ, ఖమ్మం, రాయలసీమవంటి ప్రాంతాలలో బియ్యం చాలా కొరతగా ఉన్నాయని, జొన్నలు మొదలగు చేదచారు చాలా ఆహారధాన్యాలు కొరకక పల్లెప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇతర రాష్ట్రాలవారికి తెల్పవలసి ఉన్నది.

అక్రమరవాణాను నిరోధించడానికి ప్రత్యేకసిబ్బంది ఉన్నప్పటికీ, మనరాష్ట్రంనుండి పొరుగు రాష్ట్రాలకు భారీ యెత్తున బియ్యం అక్రమ రవాణా అవుతున్నందున రాష్ట్రంలో నిల్వలు బాగ దెబ్బతిన్నాయి. ధాన్యం సేకరణకు రాష్ట్రం సమర్థవంతమైన చర్యలు గైకొన్నదా లేదా అనే విషయం కేంద్ర ప్రభుత్వం తమ స్వంత వ్యవస్థ అయిన ఆహార ధాన్యాల కార్పొరేషన్ నుండి తెలుసుకొని ఉండవలసినది. ఉత్పత్తి దారులు తమ వద్ద ఉన్న ధాన్యాన్ని అమ్మడానికి ఆకర్షణ చూపే నిమిత్తం గత 12నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రెండు సార్లు ధాన్యం ధరను పెంచినది. ఫలితంగా రేషనింగ్ అమలులో ఉన్న ప్రాంతాలకు సరఫరా చేసే ధాన్యంపై సబ్సిడీ క్రింద రాష్ట్రప్రభుత్వం ఎక్కువ డబ్బు భర్తీచేయవలసి వస్తున్నది.

ఈవిషయాలన్నిటిని తగిన యంత్రాంగంద్వారా కేంద్రప్రభుత్వ దృష్టికి వేగవంతంగా అమ్మకమయ్యే జాతీయ పత్రికల దృష్టికి వచ్చేటా తీసుకు రావలసినది.

నాగార్జున సాగర్

నాగార్జున సాగర్ ఆనకట్టపై గేట్ల నిర్మాణావశ్యకత గురించిమాట్లాడుతూ ఇదివరకే మన రాష్ట్రప్రభుత్వం ఎటువంటి ప్రచారం చేయలేదు. మొత్తం 160 కోట్ల వ్యయంతో నిర్మాణమవుతున్న ఈ ప్రాజెక్టు ఆనకట్టపై రెండు రోడ్డుబోర్డు ఖర్చుతో వెలకట్టిన ఈ గేట్లవల్ల ఈ ప్రాజెక్టుద్వారా ఇయబ్బు బాసులకు మహారాష్ట్ర మైనర్ ప్రధాన కాలువలు పారుతున్నట్టు అదనపు నీటి సరఫరా హక్కుకూడా కలుగుతుంది.

నిజానికి లోతైనదేశ్రేష్ఠ గేట్లు అవసరమవుతుంటే మేము సరఫరాచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆ రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే ప్రకటించి ఉన్నది. పూర్వం కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషన్ ఈ ప్రతిపాదనను ఆమోదించి ఉన్నదనే అభిప్రాయం ప్రజలలో ఉన్నది. ఈ అభిప్రాయం ఇప్పుడు ఉన్నట్లయితే ఈ విషయం ఇప్పుడు ఉత్పన్నమయ్యేదే కాదు. ఇప్పుడు ఈ విషయం అందరికీ తెలుసు. ఇప్పుడు ఈ గేట్లను నిర్మాణాన్ని వ్యతిరేకించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ తీవ్రమైనదిగ భయాందోళనలను నివారించడానికి ప్రయత్నంచేసి ఉండవలసినది. కాని చేయలేదు.

పార్లమెంటు లో ఢిల్లీలో ఇతర రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ వారాన్ని విపరీతంగా ప్రచారం చేస్తూనుండే రాష్ట్రప్రభుత్వం లేమిలో సమస్యకుంటి అనేసరికి మైనరమూ వారాన్ని తా అనవలయాలి కాని అలా

(మిగతా తప పేజీలో)

అమెరికాకు మనదేశం చెల్లించవలసిన రుణం

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (పి.టి.ఐ)

భారత దేశానికి అమెరికాబాంధవులకు ఇచ్చిన రుణాలు గ్రాంట్లు మొత్తం 787 కోట్ల 18 లక్షల డాలర్లు అంటే 5903 కోట్ల 85 లక్షల రూపాయల మేర ఉంటుందని అమెరికా ప్రభుత్వ శాఖ నేడు పేర్కొంటోంది.

సెప్టెంబర్ 11న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 7(ఎ.ఎన్.ఎస్.)

ఈనెల 8న నిరవధికంగా వాయిదా పడిన రాష్ట్రశాసనసభ్యుల సమావేశం వచ్చే నెల 11నతేదీన ప్రారంభమవుతుంది. ఈ సమావేశం 15రోజులపాటు కొనసాగుతుంది. సెప్టెంబర్ లో జరిగే అసెంబ్లీ సమావేశంలో పరిశీలనకు వచ్చే కీలక అధికార బిల్లులలో భూమిశిస్తు, మధ్యనిషేధ చట్టం సవరణ బిల్లులుఉన్నవి. భూమిశిస్తుబిల్లు, మద్యనిషేధ సవరణబిల్లులను సెలక్టు కమిటీ పరిశీలిస్తున్నది.

పాకిస్తాన్‌లో రాజకీయ ఖైదీలుగా పలువురు హిందువుల నిర్బంధం

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (పి.టి.ఐ)

తూర్పుపాకిస్తాన్‌లో పలువురుహిందువులను రాజకీయఖైదీలుగా నిర్బంధంలోనే ఉంచారని భారత పరిస్థితి దుర్భరంగా ఉన్నదని లోక్‌సభలో విదేశాంగమంత్రి శ్రీ ఛాగ్లా చెప్పారు. అయితే భారతీయు లెవరూ రాజకీయ ఖైదీలుగా లేరని ఆయన వివరించారు.

భాషా సమస్యకు పరిష్కార మార్గం

త్రిగుణసేన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (యు.ఎన్.ఐ)

పార్లమెంటు ప్రభుత్వము జాతీయ విద్యావిధానాన్ని ఆమోదించినట్లయితే ఈవిధానాన్ని అమలుచేయడానికి సాధ్యసంప్రాప్తమే అయిన భాషాసమస్య "సుఖంగా" పరిష్కార మవుతుందని కేంద్ర విద్యాశాఖమంత్రి డా॥ త్రిగుణసేన్ నేడు రాజ్యసభలోచెప్పారు.

విద్యాసంఘం ని వేదిక ను, పార్లమెంటుసభ్యులతో ఏర్పాటయిన కమిటి నివేదికను సభ ఆమోదంకోసం ప్రతిపాదిస్తూ. ఈకమిటిలోని మెజారిటీ సభ్యులు నిర్ణయించినట్లు సంపూర్ణంగా పరిశీలించాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటు ఈనివేదికలోను పరిశీలించవలసినవాటి ఉనివేదికలోని నిర్ణయాలను అమలుచేయడానికి తదుపరి చర్యలు పైకొనవలసిన్నదికమాన్ని చూపించడం గలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



అఖిలభారత ఉప్పుత్పత్తిదారుల సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖలాలు ఈ నెల 6వ తేదీన కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమదుకు చిందుచేసినప్పటి దృశ్యం. చిత్రంలో ముఖ్యమంత్రి రాష్ట్ర పరిశ్రమల మంత్రి కూడా ఉన్నారు.

బెంగాల్ మంత్రులలో విభేదాలు తీవ్రమౌతున్న సూచన

కలకత్తా, ఆగస్టు 7 (యుఎన్ఐ)

బెంగాల్ ప్రభుత్వోద్యోగుల పేతనాల స్కేళ్ళ పరిశీలనకు పేకమిషన్ నియామకంపై రాష్ట్ర మంత్రివర్గంలో తలెత్తిన విభేదాలు తీవ్రరూపం దాల్చినవి.

రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించక ముందే ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు ఈ పేకమిషన్ ను నియమించినందుకు ముఖ్యమంత్రి పట్లో ఎనిమిది మంది మంత్రులు అసంతృప్తి తెలియజేశారు.

ఆహార పరిస్థితిపై లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (పి.టి.ఐ)

కేంద్ర ఆహారధాన్యాలను త్వరితంగానూ, అధికంగానూ సరఫరా చేయాలని కొరత రాష్ట్రాలసభ్యులు నేడు లోక్‌సభలో కోరారు.

ఆహారరంగంలో స్టేట్ మంత్రి శ్రీ ఎ.పి. జైన్ ఆహారధాన్యాల పరిస్థితిపై ప్రతిపాదించిన తీర్మానంపై సభలో సుమారు మూడు గంటల సేపు చర్చ జరిగినది. "నిగ్రహంతోనూ, ఆకళింపుతోనూ ఉంటే మరో రెండుమూడుమాసాలుకూడా కష్టంగా ఉండనున్న ఆహారపరిస్థితిని తట్టుకోవచ్చునని మంత్రి ఆశాభావం వెలిబుచ్చారు. ఆగస్టు మాసంలోకూడా బియ్యంపరిస్థితి కష్టంగానే ఉంటుందని మంత్రి స్పష్టంగా చెప్పారు.

కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో ఆహారపరిస్థితి చేయిదాటి పోయినట్టయితే అక్కడ "ధాన్యాల దోపిడి" "విధ్వంసకర పరిణామాలు" ఏర్పడవచ్చునని ఆరాష్ట్రాల సభ్యులు హెచ్చరించారు.

మహారాష్ట్ర, గుజరాత్, నాగాలాండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి ఇతర కొరత రాష్ట్రాలు, దుర్భిక్షప్రాంతమైన బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సభ్యులు కూడా అదనంగా ధాన్యం కావాలని కోరారు.

సభ్యులు కోరినంతకాలం చర్చను కొనసాగించడానికి అనుమతిస్తామని స్పీకర్, అధ్యక్షుడు డిప్యూటీ స్పీకర్ చెప్పినప్పటికీ, సభలో కోరం లేకపోవడంవల్ల రాత్రి 7-55 గంటలకే సమావేశం అర్ధాంతరంగా ముగిసినది.

అర్థిక దుస్థితి దృష్ట్యా రాష్ట్రప్రభుత్వ చర్య

జీతాలు తప్ప అన్నిరకాల ఇతర చెల్లింపుల నిలిపివేత

హైదరాబాద్, ఆగస్టు 7 (పి.టి.ఐ)

ప్రభుత్వసిబ్బందికి వేతనాలు అనే అర్థం వస్తుంది కనుక ఇతర వస్తులక్రింద రకరకాలనుండి కాని బ్యాంకులలో ప్రభుత్వ ఖాతానుండి కాని, ఏ బిల్లుల్లోనైనా రాష్ట్రప్రభుత్వం అత్యావశ్యకంగా ఉత్తర్వు చేసినట్టు చేయ వలియవచ్చినది.

ఈ నిలుపుదల ఈ నెల ఒకటవ తేదీ మొదలు 15వ తేదీ వరకు అమలులో ఉంటుంది. అయితే పరిస్థితి ఈ లోగా మెరుగు పడితే ఈ ఆదేశాలను ముందుగానే ఉత్తర్వులు జారీచేయడం సాధ్యమనుకు కూడా తెలుస్తున్నది.

ప్రభుత్వం, అన్ని వర్గాలలోని ప్రజాప్రతినిధులకు, ఇతర అధికారులకు పంపిన గ్రామసందేశాలు ఆదేశాలు జారీచేసినట్టు తెలుస్తున్నది.

వి.టి.ఐ. నివేదిక అర్థికశాఖ అధికారులను ప్రశ్నించగా, పొదుపుచర్యలు నిలుపుదలకు నిరాకరించారు.

ఆ వార్తను "అవునని లేదా కాదని నేను చెప్పను" అని అర్థికశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

ప్రభుత్వం ఆ నిర్ణయం ఉత్తర్వు చేయడానికి అర్థిక పరిస్థితి క్లిష్టమైనదా కాలేదు, ఓవర్ డ్రాఫ్ట్ కాకి అధికంగా ఉండడం కారణమన్నారని విదితమే.

ఈ నెల 4వ తేదీన నాగార్జునసాగర్ కాలువలకు నీరు వదలే సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అక్కడ ఉన్నప్పుడు జరిగిన కాంగ్రెస్ శాసన సభ్యుల సమావేశంలో ముఖ్యమంత్రి మర్రిచెన్నారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి "కుదుపు దశలో" చేరినదని చెప్పారు. రాష్ట్ర పరిస్థితిని సాధ్యమైనంత త్వరలో పరిశీలించాలని, క్లిష్టపరిస్థితిని అధిగమించడానికి రాష్ట్రానికి సహాయం అందించాలని ప్రధానికి ఆయన విన్నవించి చెప్పారు.

ఖమ్మంజిల్లాలోనుండి ఫిరాయింపులు

ప్రభుత్వోద్యోగుల వేతనాలు తప్ప, ఇతర పద్దులక్రింద ఇతరత్రా ఖర్చులనుండి కాని, ఖజానాలలో ప్రభుత్వ ఖాతానుండి కాని, ఏ బిల్లుల్లోనైనా రాష్ట్రప్రభుత్వం అత్యావశ్యకంగా ఉత్తర్వు చేసినట్టు చేయ వలియవచ్చినది.

ఈ నిలుపుదల ఈ నెల ఒకటవ తేదీ మొదలు 15వ తేదీ వరకు అమలులో ఉంటుంది. అయితే పరిస్థితి ఈ లోగా మెరుగు పడితే ఈ ఆదేశాలను ముందుగానే ఉత్తర్వులు జారీచేయడం సాధ్యమనుకు కూడా తెలుస్తున్నది.

ప్రభుత్వం, అన్ని వర్గాలలోని ప్రజాప్రతినిధులకు, ఇతర అధికారులకు పంపిన గ్రామసందేశాలు ఆదేశాలు జారీచేసినట్టు తెలుస్తున్నది.

వి.టి.ఐ. నివేదిక అర్థికశాఖ అధికారులను ప్రశ్నించగా, పొదుపుచర్యలు నిలుపుదలకు నిరాకరించారు.

ఆ వార్తను "అవునని లేదా కాదని నేను చెప్పను" అని అర్థికశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

ప్రభుత్వం ఆ నిర్ణయం ఉత్తర్వు చేయడానికి అర్థిక పరిస్థితి క్లిష్టమైనదా కాలేదు, ఓవర్ డ్రాఫ్ట్ కాకి అధికంగా ఉండడం కారణమన్నారని విదితమే.

ఈ నెల 4వ తేదీన నాగార్జునసాగర్ కాలువలకు నీరు వదలే సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అక్కడ ఉన్నప్పుడు జరిగిన కాంగ్రెస్ శాసన సభ్యుల సమావేశంలో ముఖ్యమంత్రి మర్రిచెన్నారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి "కుదుపు దశలో" చేరినదని చెప్పారు. రాష్ట్ర పరిస్థితిని సాధ్యమైనంత త్వరలో పరిశీలించాలని, క్లిష్టపరిస్థితిని అధిగమించడానికి రాష్ట్రానికి సహాయం అందించాలని ప్రధానికి ఆయన విన్నవించి చెప్పారు.

ఎ.సి.కి పూర్తి స్వస్థత: 11న నగరానికి రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7

కాన్పూర్ వ్యాధికి మద్రాసులో వైద్యచికిత్స పొందుతున్న రాష్ట్ర హోంమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ఈనెల 11న ఇక్కడికి తిరిగి వస్తారు. ఆయన పూర్తిఆరోగ్యాన్ని పొందినట్టు తెలుస్తున్నది. శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ఈనెల 14వ తేదీ ఉదయం 9-15కు మద్రాసు-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు స్టేషనుకు చేరుతారు

లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యులు కొందరి వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (యు.ఎన్.ఐ)

బిహార్, గిరిజన కమిషనర్ నివేదికపై నేడు లోక్‌సభచర్చలో పాల్గొనడానికి సమయం ఎక్కువగాలేని కారణాన డిప్యూటీస్పీకర్ శ్రీఆర్.కె.ఖాదిల్కర్ అనుకూలం ఇవ్వనందున కొందరు కాంగ్రెస్ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.

చర్చను నేడు పూర్తిచేయించాలని స్పీకర్ ఆదేశించారని, అందుచేత అవకాశంఇవ్వలేనని డిప్యూటీస్పీకర్ చెప్పారు.

కాని ఆసభ్యులు వాకౌట్ చేసిన తర్వాత డిప్యూటీ స్పీకర్ చాలా మంది సభ్యులు చర్చలో పాల్గొనాలన్న పట్టుదలతో ఉన్నందున చర్చను రెండు గంటలు పొడిగించడానికిఅంగీకరిస్తారా అని సభ్యులను ప్రశ్నించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ సుభాగ్ సింగ్ కూడా సభ్యులు మాట్లాడుటానికి అవసరంగా సహకరించగలరని అన్నారు.

పంచాంగం

మంగళవారం, ఆగస్టు 8

వ్యక్తిశ్రీ చాంద్రమాన ప్లవంగనామ సంవత్సర శ్రావణ శుక్ల తదియ రాత్రి గం 1-03 నిముల వరకు. తదుపరి చవితి. పుష్య రాత్రి గం 10-34 నిముల వరకు. తర్వాత ఉత్తర పర్వం ఉదయం గం 7-46 నిముల నుండి గం. 9-15 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము. ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, శిల్పకారంగ సంబంధ విషయములకూ, వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత, నాట్య, చలన చిత్ర రంగ సంబంధ విషయములకూ శుభము.

ఆంధ్రభూమి

మంగళవారం, 8 ఆగస్టు 67

విధి నిర్వహణ పరిధి

మన రాష్ట్రంలో ప్రజలు బియ్యం వాడకాన్ని తగ్గించుకొని, పశ్చిమబెంగాల్, కేరళ, మహారాష్ట్ర ప్రాంతాలకు ఇతోధికంగా సరఫరాచేయాలని ప్రధాని ఇందిరాగాంధీ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్టు పత్రికావార్తలు వెలువడినవి.

ఈ సలహా సదుద్దేశాలతో కూడుకొన్నదనడం నిస్సంశయం. క్లిష్ట పరిస్థితి ఏర్పడినప్పుడు మిగులురాష్ట్రం, తరుగు ప్రాంతాలను ఆదుకోవడానికి సంతోషపూర్వకంగా ముందంజ వేయవలసిందే. అందులో ప్రత్యేకించి ఆహారం విషయంలో మరింత దీక్షాతత్పర ప్రదర్శించాలి. బంధుమిత్రులకు, అతిథి అభ్యాగతులకు అతిథ్యం ఇచ్చి సంతుష్టిచెందడం సగర్వంగా భావించే సంప్రదాయం ఆంధ్రప్రదేశ్‌లో అనాదికాలం నుండి అవిచ్ఛిన్నంగా వస్తున్నది. దేశకాల పరిస్థితు లెంతగా మార్పుచెందినా, జీవితం ఎంత దుర్భరంగా పరిణమించినా నేటికీ ఈ సంప్రదాయం చెక్కుచెదరలేదు.

ఇటువంటి సత్సంప్రదాయాలే మహోన్నతులైన వ్యక్తులు ఆవిర్భవించడానికి ఆస్కారం కల్పిస్తాయి, అన్నార్తులకు అన్నదానం చేయడమే పరమధర్మంగా భావించి, దీక్షబూని, తమ సర్వస్వాన్ని ధారపోసిన మహనీయులున్నారు గోదావరి మండలానికి చెందిన దొడ్డా సీతమ్మగారు అట్టి మహనీయవ్యక్తుల కోవకు చెందినవారు. జాతి, కులం, మతం వంటి సంకుచిత పరిధులకు ఆమె ఔదార్య ప్రవృత్తిలో స్థానంలేదు. క్షుద్బాధాపీడితులకు అన్నదానం చేయడంతో ఆమె అహర్నిశలు గడిపారు. "ఆమె 7వ ఎడ్వర్డ్ రాజుకు సమకాలికురాలు. ఒకప్పుడు గోదావరి వరద ఉధృతంగా ఉన్నా లక్ష్యంసేయక. ఈదుకుంటూవెళ్ళి ఆవలిఒడ్డున ఉన్న అన్నార్తుడైన హరిజనునికి ఆమె ఆహారం అందజేశారు. ఎటువంటి పటాటోపం లేకుండా మానవసేవచేస్తూ ఖ్యాతిగాంచిన ఆ మాతృమూర్తిని సత్కరించడం తమ కర్తవ్యమని ఆనాటి బ్రిటిష్ పరిపాలకులు భావించారు. ఎడ్వర్డ్ చక్రవర్తి నుండి పతకం, ప్రశంసాపత్రం ఆమెకు అందినవి.

తెలుగువారిలో ఆవేశ, ఉద్వేగాలు అధికం. సమష్టిగా వారిలో బలహీనతలు లేకపోలేదు. ఆమాటకువస్తే లోపాలు లేనివారెవరు? తమ ఆహారం కడపటిముద్దనుసైతం ఇతరులకు సమర్పించడంలో వెనుకంజవేసే తత్వంమాత్రం వారికి లేదు. ఆంధ్రుల స్వభావాన్ని ప్రధాని సవ్యంగా అవగాహన చేసుకొని ఉంటే, ఇతర రాష్ట్రాలకు వీలైనంత ఎక్కువగా సరఫరా చేయడానికై పూర్తి పరిమితిమేరకు తమ అవసరాలను ప్రజలు తగ్గించుకొన్నారన్న విషయం ఆమెకు అవగతమై ఉండేది.

రేషన్‌క్రింద సరఫరాచేసే బియ్యం పరిమితిని రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే పూర్తిగా తగ్గించివేసింది. రేషన్ కార్డులపై వారానికని ఇచ్చే బియ్యం నాలుగురోజులకైనా చాలడంలేదు. ఇట్టి పరిస్థితులలో, ఇతర నగరాలలో ఇస్తున్న బియ్యం రేషన్‌కన్నా మన రాష్ట్రంలో రేషన్ రెట్టింపు అనే అబోహ ప్రధానికి ఉన్నట్టు వ్యక్తపడినది.

ఆమె పేర్కొన్న గణాంక సమాచారం కొంతవరకు వాస్తవమే కావచ్చు. కాని బొంబాయిలోని ప్రజలకు బియ్యంకన్నా, గోధుమ ప్రీతికరమని ఆమెకు సవినయపూర్వకంగా మనం తెలుపవచ్చు. తెలుగువారికి వరి అన్నం ప్రధానమైన ఆహారం. పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాల ప్రజలుకూడా బియ్యాన్నే వాడుతారు గనుక, ఆ రెండు రాష్ట్రాలను ప్రస్తావించడం సహేతుకంగా ఉండేది. కేరళలో ఉప్పుడు బియ్యం వాడకం ఎక్కువ.

ఏమైనా ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన బియ్యం నిల్వలు లేవనేది అత్యంత గమనార్హం. రాష్ట్రంలో మిగులుగా ఉన్న ధాన్యాన్ని అంతా ప్రభుత్వం ధాన్యసేకరణ ద్వారా వశం చేసుకొన్నదని రెవెన్యూ, సివిల్ సప్లైస్ శాఖల మంత్రి శ్రీ పి.వి. రాజు పేర్కొన్నారు భారీఎత్తున రాష్ట్రంలో బ్లాక్ మార్కెట్ సాగుతున్నమాట వాస్తవమే. అది దేశవ్యాప్తంగానే సాగుతున్నది. దుర్భరమైన దామానికి గురి అయిన బీహార్ రాష్ట్రంలోని గ్రామాలు పట్టణాలలో, పొచ్చు ధరలైతే సమృద్ధిగా ఆహార ధాన్యాలు లభిస్తున్నాయనేది లోక విదితం. మరి ఆ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఈ దమనకాండ నిల్వలను బయటపెట్టడానికి గైకొన్న చర్యలేమిటి.

రేషన్ పేరిట ప్రభుత్వం సరఫరా చేస్తున్న విచిత్రమైన రకాల బియ్యం భుజించినవారి ఉదరకోశాలలో "సర్పల్ బారీ" కల్లోలాలవంటివి సృష్టిస్తున్నాయి పలుపురు అజీర్ణవ్యాధులకు గురి అవుతున్నట్టు డాక్టర్లు చెబుతున్నారు బంగారుతీగలు "ఇనుప తీగల"వలె ఉంటున్నవి మరి మన రాష్ట్రంలోని వరంగల్లు, నెల్లూరు ప్రాంతాలలో పరదే బియ్యం ఏమౌతున్నాయో ఎవరికీ తెలియడంలేదు.

తెలుగు రాష్ట్రాలకు సహాయం చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సర్వవిధాలా కృషిచేస్తున్నారు. నిజానిజాలను కేంద్రానికి సవివరించేందుకై ఢిల్లీకి వెళ్ళిన రెవెన్యూ మంత్రి కృతకృత్యులు కాగలరని ఆశింపవచ్చు. పండించేవారికి తమ పంటను అమ్ముకొనే హక్కు ఉన్నదికదా?

నిరంతరం ఆహారంకొరతను గురించే సతమతమౌతున్న జాతికి సుఖ [illegible] అయినా యోచించే వ్యవధి, ఓపిక [illegible] శోచనీయమైన పరిస్థితి.

ఆర్థిక మాంద్యంవల్ల ఉత్పత్తి తగ్గుదల, నిరుద్యోగం వ్యాప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (యు.ఎన్.ఐ)

దేశంలో ప్రధానమైన పారిశ్రామిక కేంద్రాలన్నిటికి ఆర్థిక మాంద్యం ఆవహించడంతో ఉత్పత్తి తగ్గిపోవడం, నిరుద్యోగం ప్రబలడం సంభవించింది.

కత ఏప్రిల్‌లో కొన్ని భారీ పరిశ్రమలలో హఠాత్తుగా ఈ మాంద్యం సంభవించిందనీ, తత్ఫలితంగా, ఆరంగంపై ఆధారపడి ఉన్న అనుబంధ పరిశ్రమలన్నీ కూడా దాని దుష్ప్రభావానికి గురి అయినవని వివిధ కేంద్రాల నుండి అందిన వార్తల పరిశీలనవల్ల తెలియది.

రైళ్ళపెట్టె సామగ్రి కొనుగోలు తగ్గించడం, బొగ్గుకారోపంటి భారీప్రభుత్వ రంగం పరిశ్రమల నిర్మాణం మందగించడం, సాగడం ముడిపదార్థాల దరులు పెరగడం, రిజర్వ్ బ్యాంకు రుణ సదుపాయాలపై పరిమితులు విధించడం ఈ మాంద్యానికి దారితీసాయని చెప్పడం జరుగుతున్నది.

వ్యవసాయోత్పత్తులపై ఆధారపడిన జవుళిమిల్లును, ఊలు మిల్లులు, చక్కెర ఫ్యాక్టరీలవంటి పరిశ్రమలు గత రెండేళ్ళుగా పటుకు దెబ్బతిన్నందున ఉత్పత్తి తగ్గించుకోవలసి వచ్చింది.

బెంగాల్‌లో ఉత్పత్తి పడిపోవడానికి ఘెరావ్‌లే కారణమనే వాదంపై లక్షధికారి, అధికార వర్గాలవారి వాదనలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి.

దేశంలో వివిధపారిశ్రామిక కేంద్రాల పరిస్థితి ఈ దిగువ పేర్కొన్న విధంగా ఉన్నది:-

బొంబాయిలో 10వేల మంది కార్మికుల తొలగింపు

బొంబాయిలో ఆర్థిక మాంద్యం ఫలితంగా 10వేల మంది కార్మికులను తాత్కాలికంగా తొలగించడమో రిట్రెంచ్ చేయడమో జరిగింది. వారిలో అధిక సంఖ్యాకులు ఇంజనీరింగ్ పరిశ్రమకు చెందినవారు.

వేగన్ల నిర్మాణం, లోహాలతో చక్రాలను తయారు చేయడం, మోటారుకార్లు, లోహ కార్మాగారాలు, యంత్రపరికరాలు, యంత్రాలు ఎలక్ట్రిక్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కేబుళ్ళు, క్రేన్లు మొదలైనవాటి పరిశ్రమలు ఈ మాంద్యంవల్ల బాగాదెబ్బతిన్నవి.

ఈ మాంద్యపు ప్రభావం ఇతర పరిశ్రమలపై కూడా కొంత దైనందిన్ముందో పోకక తప్పదని ఈ రంగానికి చెందిన ప్రముఖుడొకరు అన్నారు.

బొగ్గారో ఉక్కు కర్మాగారాన్ని స్థాపించే ప్రతిపాదన కార్యరూపంధరించక పోవడంతో స్ట్రక్చరల్ ఫేబ్రికేషన్ పరిశ్రమ రెండేళ్ళక్రితం ఉత్పత్తి తగ్గించుకోవలసి వచ్చింది. అదే ఈ మాంద్యానికి నాంది అని పారిశ్రామిక వేత్తలు పేర్కొంటున్నారు.

ప్రైవేటు రంగంలోని పరిశ్రమలు పూర్తి ఉత్పాదనా పాటవం మేరకు పని చేయకుండా ఉన్న స్థితిలో ప్రభుత్వ రంగంలో స్ట్రక్చరల్ ఫేబ్రికేషన్ పరిశ్రమలను నెలకొల్పడంలో పరిస్థితి విషమించింది. ప్రైవేటు రంగంలో ఈ తరహాకు చెందిన పరిశ్రమలు దాటి ఉత్పాదనా పాటవంలో సగం మేరకు మాత్రమే పనిచేస్తున్నాయి.

పత్రికాశక అంచనాల ప్రాతిపదికపై సిగ్నల్ నిర్మాణం పరిశ్రమ ఉత్పాదన పాటవాన్ని పారిశ్రామికులు పెంపొందించుకున్నారు. అయితే రైళ్ళపెట్టెల వేగన్ల, కొనుగోలును హఠాత్తుగా 20 శాతం మేరకు తగ్గించడంతో ఈ పరిశ్రమ చిక్కులకు గురి అయినది.

వ్యవసాయోత్పత్తి తగ్గిన పరిణామంగా, దాన్పై ఆధారపడిన పరిశ్రమలు మాంద్యానికి గురి అయినాయి. ఆ పరిశ్రమలు కొనుగోలు చేసే ఇతర వస్తువులపయినూ సరుకు పడిపోయింది.

కళ్ళత్తూలో ఘెరావుల ప్రభావం

నిత్యమ్ బెంగాల్‌లో ఆర్థికంగా పర్యవసిత అస్థిత పరిస్థితి ఘెరావ్‌లతో కారణమనీ, దేశమంతటా ఉన్న ఆర్థిక మాంద్యం కారణం కానిపారిశ్రామిక హడావుడి మందులుల వాడు బాధిస్తున్నారు.

గత మార్చి, మే నెలల మధ్య కాలంలో 818 ఘెరావులు జరిగాయి. కొన్ని పరిశ్రమలు మూసివేయడం జరిగినదని వారు పేర్కొంటున్నారు.

రాష్ట్రప్రభుత్వ అధికార వర్గాలవారు ఈ వాదాన్ని తిరస్కరిస్తున్నారు. పారిశ్రామికోత్పత్తి ఘెరావుల వల్ల 5 శాతం మాత్రమే తగ్గినదని అధికార వర్గాలవారు పేర్కొంటున్నారు. 20 శాతం మేరకు ఘెరావుల వల్ల తగ్గినట్లు స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పంజోరా వాదిస్తున్నారు.

బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలు ఈ విధంగా వివరించారు: బెంగాల్ పరిశ్రమలలో ప్రత్యేకించి ఇంజనీరింగ్ పరిశ్రమ గత కొన్ని నెలలుగా ఉత్పాదనాపాటవంలో సగంకన్నా తక్కువ మేరకే పనిచేస్తున్నది. ఈ పరిశ్రమ మూసివేతకు, కార్మిక తొలగింపులకు అనుమతిస్తే ప్రభుత్వపు నిర్మాణాత్మక పాత్రకు [illegible] అవుతుంది. [illegible] శ్రీ పంజోరా [illegible] అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో 10వేల మంది కార్మికులకు నిరుద్యోగం

భారీ ఎత్తున ఇంజనీరింగ్ పరిశ్రమలలో మూకఉద్యోగిగా కార్మికులను తాత్కాలికంగా తొలగించివేశారన్నదే అసమ్మతిజాడ్‌ను ఆవరించిన ఆర్థిక మాంద్యానికి నిదర్శనం.

రాష్ట్ర వార్షిక ప్రణాళిక సరూపాందించడంలో జరిగిన జాప్యంవల్ల ఈ పరిశ్రమ ఉత్పత్తికి ఆర్డర్లు అందలేదు.

ఇంజనీరింగ్ సామగ్రులను భారీ ఎత్తున కొనుగోలుచేసే జవుళి పరిశ్రమ, ఇప్పుడు అత్యంత అవసరమైన వాటినే కొనుగోలుచేస్తూ, పూర్తిగా పనికి రావని పారివేసే యంత్రాలే మరమ్మతులతో సరిపెట్టుకొంటున్నది.

అయితే పంపులు, ఆయిల్ ఇంజన్లు మొదలైన వ్యవసాయ పరికరాలను ఉత్పత్తి చేసే పరిశ్రమ మాత్రం ప్రభుత్వ రుణాలు, సబ్సిడీలు సమృద్ధిగా లభించడంతో సురక్షితంగా ఉన్నది.

బెంగుళూర్‌లో 200 పరిశ్రమల మూసివేత

మైసూరు రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యాలయంనుండి అందిన సమాచారం ప్రకారం. రాష్ట్రంలోని 2709 ఫ్యాక్టరీలలో సుమారు 200 వరకు మూసివేసట్టు తెస్తుంది.

ఎరువులతో సహా వివిధ పరిశ్రమల స్థాపనకై మంజూరైన 800 లైసెన్స్‌లను ఉపయోగించుకోకుండానే వదలివేశారు.

ప్రభుత్వ రంగంలోని భారత్ ఎలక్ట్రానిక్స్, హిందుస్థాన్ మెషీన్ టూల్స్ కోలాయి. ఆర్థిక మాంద్యాన్ని కారణంగా ఆ సంస్థలు పేర్కొన్నారు.

పేగన్ల నిర్మాణం, స్టీల్‌పర్లో ఇంజనీరింగ్, లోహపరిశ్రమ, ఉక్కుపాత పరిశ్రమ, జవుళిమిల్లుల యంత్రాల పరిశ్రమ మాంద్యంవల్ల దెబ్బతిన్నంతగా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పరిశ్రమ దెబ్బతినలేదు.

అహ్మదాబాద్‌లో 10వేలమంది కార్మికులకు నిరుద్యోగం

భారీ ఎత్తున ఇంజనీరింగ్ పరిశ్రమలలో మూకఉద్యోగిగా కార్మికులను తాత్కాలికంగా తొలగించివేశారన్నదే అహమ్మదాబాద్‌ను ఆవరించిన ఆర్థిక మాంద్యానికి నిదర్శనం.

రాష్ట్ర వార్షిక ప్రణాళిక సరూపాందించడంలో జరిగిన జాప్యంవల్ల ఈ పరిశ్రమ ఉత్పత్తికి ఆర్డర్లు అందలేదు.

ఇంజనీరింగ్ సామగ్రులను భారీ ఎత్తున కొనుగోలుచేసే జవుళి పరిశ్రమ, ఇప్పుడు అత్యంత అవసరమైన వాటినే కొనుగోలుచేస్తూ, పనికి రావని పారివేసే యంత్రాలే మరమ్మతులతో సరిపెట్టుకొంటున్నది.

అయితే పంపులు, ఆయిల్ ఇంజన్లు మొదలైన వ్యవసాయ పరికరాలను ఉత్పత్తి చేసే పరిశ్రమ మాత్రం ప్రభుత్వ రుణాలు, సబ్సిడీలు సమృద్ధిగా లభించడంతో సురక్షితంగా ఉన్నది.

హరియాణాలో పారిశ్రామికోత్పత్తి గత కొన్ని నెలల్లో 30 శాతం తగ్గినది.

భారత ఎర్త్‌మూవర్స్ వంటి భారీ పరిశ్రమలు సైతం ఈ మాంద్య ప్రభావంనుండి తప్పించుకోలేకపోయాయి.

రక్షణావసరాలకు సంబంధించిన హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్స్, ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ మాత్రం ఈ చిక్కులకు గురి కాలేదు. పైగా వీటి రంగంలోనిఇంజనీరింగ్, యంత్రపరికరాలు బవుళి పరిశ్రమలు బాగా దెబ్బతిన్నాయి.

పంజాబ్‌లో 75శాతం మేరకు మరమగ్గాలు మూలపడిన స్థితి

పంజాబ్‌లో ఉవుళి పరిశ్రమ ప్రత్యేకించి ఆర్టిసిల్క్ పరిశ్రమ. ఇంజనీరింగ్ రంగంలో యంత్రపరికరాల పరిశ్రమ ప్రముఖ మాంద్యంవల్ల తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోవలసి వస్తున్నది.

75శాతం మేరకు మరమగ్గాలు మూలపడినవి. ఎప్పుడూ కోటీరూపాయల మేరకు తయారైన సామాగ్రులను విక్రయానికి సిద్ధంగాఉంచే యంత్రపరికరాల పరిశ్రమ స్తంభించి పోయినది.

క్రమేణా ఈ మాంద్యం ఇతర పరిశ్రమలకు కూడా వ్యాపిస్తున్నదని నివేదికలు పేర్కొంటున్నారు.

ఏమైనా మిగిలిన రాష్ట్రాలతోపోల్చి చూస్తే పంజాబ్‌లో పరిశ్రమల పరిస్థితి మెరుగుగా ఉన్నదని అధికారులు పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల ధరలు తక్కువగా ఉండడం. జవుళి పరిశ్రమ ఉత్పత్తుల ఎగుమతి పెరుగుదల పరిశ్రమలు పేర్కొన్నారు తరహా లకు చెందిన ఉండడంకొన్ని జవుళి మిల్లులలోని పారిశ్రామిక వివాదాలను ప్రభుత్వం పరిష్కరించడం ఆశాజనకమైన సూచనలని అధికారులు భావిస్తున్నారు.

జాలంధర్, అమృతసర్ లలో వస్త్రోత్పత్తి మాంద్యపు ప్రభావం పరిమితంగానే ఉన్నది.

హర్యానాలో పారిశ్రామికోత్పత్తి గత కొన్ని నెలల్లో 30 శాతం తగ్గినది.

దౌత్య కార్యాలయాల విస్కీ, సిగరెట్ల దిగుమతిపై ఆంక్షలు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (యు.ఎన్.ఐ)

విదేశ రాయబార కార్యాలయాలు భారీఎత్తున విస్కీ, సిగరెట్లు దిగుమతి చేసుకోవడం అదుపులో ఉంచడానికై ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని విదేశాంగ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా నేడు లోక్‌సభలో తెలిపారు.

మద్యం తాగుడు రవాణాను హఠాత్తు కార్యాలయాల మోటారుకార్లను ఉపయోగించడం ఎక్కువైనదనీ, ఈ విధమైన కార్యకలాపాలను అదుపులో పెట్టడానికి జినీవా ఒప్పందం ప్రకారం ఆచారం ఉన్నదా అని శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ప్రశ్నించగా మంత్రి పై విధంగా సమాధానమిచ్చారు.

రాయబార కార్యాలయానికి చెందిన దౌత్యేతర సిబ్బంది కార్యాలయం కారు నడుపుతున్నా ప్రత్యేక పాస్పోర్టు లేదనీ మంత్రి అన్నారు. దౌత్యాధికారే అయినా కార్లలో మద్యం తాగుడు రవాణా చేస్తుంటే దాన్ని పట్టివేయవచ్చునని శ్రీ చాగ్లా వివరించారు.

జోగిపేట విద్యార్థి సంఘ ఎన్నికలు

జోగిపేట, ఆగస్టు 7

జోగిపేట ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి నారాయణ గౌడు అధ్యక్షుడుగా, ఎం. డి. అజం కార్యదర్శిగా, సి. నారాయణ, ఎం. అప్పలరి, ఎ. పర్సియులు ఇతర కార్యవర్గులుగా ఎన్నికైనారు.

సుల్తానాబాద్ విద్యార్థిసంఘ ఎన్నికలు

సుల్తానాబాద్, ఆగస్టు 7

కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్ జిల్లాపరిషదున్నతపాఠశాల విద్యార్థి సంఘానికి దిగువవారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు అబ్దుల్ మజీద్ కార్యదర్శి విశ్వజ్ఞాచారి. రామకృష్ణ, సత్యయ్య, గణపతి. రామస్వామి. ప్రకాశ్ రావు వివిధశాఖలకు ఎన్నికైనారు.

ధర్మతేజవ్యవహారంపై రాజ్యసభలో గలభా

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (యు.ఎన్.ఐ.)

ఆయంతి విప్లవోద్యమ కంపెనీ మాజీ అధ్యక్షుడు ధర్మతేజ గత సంవత్సరం ఇండియాలో ఉన్నప్పుడు ఆయనను అరెస్టుచేయడంలో ప్రభుత్వం విఫలమైనదని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించినప్పుడు రాజ్య సభలో నేడు గలభా జరిగింది.

కేవలం పొరాబాటులో మేడ్లు కొనడానికి తనకు 10 లక్షల రూపాయలు కావాలని శ్రీమతిఇందిరాగాంధీ అన్నారని శ్రీ కె. కె. షా, శ్రీ మనూభాయ్ షా శ్రీ దీపక్ డాక్టర్ ధర్మతేజకు చెప్పారని పేర్కొంటూ ధర్మతేజ సమితి ఉపప్రధానికి ఒకలేఖ వ్రాశారని శ్రీ రాజ్‌నారాయణ్ ఆరోపించారు. ఇదంతట్లగల మార్పులో డాక్టర్ ధర్మతేజను అరెస్టుచేయలేదని శ్రీరాజ్ నారాయణ్ ఆరోపించారు.

పెక్కుమంది కాంగ్రెస్ సభ్యులు దీనిపై ఉద్యమంగా అభ్యంతరం చెప్పారు. సభలో ఒక లేఖను చాఖలు చేయమంటూ ఆ లేఖలోని అంశాలను ఉదహరిస్తున్నట్లు ఆరోపణలు చేయడం సమంజసమేనా అని శ్రీ మోహన్ ధారియా ప్రశ్నించారు. సభా కార్యక్రమాలలో యీ భాగాన్ని తొలగించాలని డి తొలగించాలని అంటూ కోరారు.

దానిపై సభలో సభ్యులు అభ్యంతరం చెప్పారు. పి. స్పీకర్. రాజ్యసభ వ్యవహారాల మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు సమాధానం చెప్పుతూ ప్రశ్నోత్తరాల సమయం పూర్తి కావడంతో తదుపరి శ్రీ వి. పి. సి ఎకనామిక్ టెరరిజం అంశాన్ని (స్వల్ప వ్యవధి ప్రశ్న) చర్చిస్తే బాగుంటుందని అన్నారు.

ఈ అంశంపై రెండు గంటల చర్చకు అనుమతించాలని శ్రీ నయనూభాయ్ షా కోరారు. అన్నారు.

చర్చిస్తే సమయంలోపల భారతదేశంలో ఉండబడ్డ డాక్టర్ ఈ సంస్థలకు సంబంధించిన వివరాలను శ్రీ రాజ్ నారాయణ్ డాక్టర్ రావు శ్రీ రాజ్‌నారాయణ్ సమాధానం చెప్పారు.

డాక్టర్ దక్షిణ ఆఫ్రికా లో ఉపప్రధానికి ఒక లేఖ వ్రాశారు. శ్రీ మొరార్జీ దేశాయ్ దానికి తగినరీతి సమాధానం ఇచ్చారు.

హెలికాప్టర్ మంటలు ఏడుగురి మృతి

మాస్కో, ఆగస్టు 7 (రాయిటర్)

అటవీలో వ్యాపిస్తున్న అగ్నిజ్వాలలను అదుపు చేసే ప్రయత్నంలో ఒక పెద్ద హెలికాప్టర్ కూలి పోయిన [illegible] ఏడుగురు మృతి చెందారు.

భుట్టో పౌరసత్వంపై లోక్‌సభలో ప్రశ్న

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (యు.ఎన్.ఐ)

1958 వరకు ద్వంద పౌరసత్వం అవలంబించిన పాక్ మాజీ విదేశాంగ మంత్రి జె.ఎ. భుట్టో తిరిగి భారత దేశానికివస్తే ఆయనకు భారతపౌరసత్వం ఇస్తారాలని లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగారు.

ఇది ఊహాగానాలపై ఆధారపడిన ప్రశ్న అని విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ చాగ్లా అన్నారు.

భుట్టో భారతదేశానికి రావలసి వస్తుంటే పౌరసత్వ చట్టంక్రింద ఆయన చేసిన పరిశీలించగలమని శ్రీ చాగ్లా చెప్పారు.

పాకిస్తాన్ ప్రభుత్వంనుండి రాజీనామా చేసినప్పటికి ఆయన భావాలలో ఏమాత్రం మార్పులేదని. యీ పరిస్థితిలో ఆయన భారతదేశానికి తిరిగి వస్తారా అనేది అనుమానాస్పదమని శ్రీ చాగ్లా అన్నారు.

పరంగల్‌లో చక్కెర గోధుమల కొరత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్, ఆగస్టు 7

వరంగల్ పట్టణంలో చక్కెరవరకూ అదుపుచేయలేదు. గోధుమలు అసలే ఇవ్వడంలేదు. స్థానిక కుటుంబానికి ఒకరోజు పావుసేరు ఇస్తున్నామని అధికారులను అడుగగా ఈ నెలకోటా కాలేదనుచున్నారు. దియ్యంపట్టణాలో 51 మాపాయలకు 100మాపాయలు చొప్పున అమ్ముచున్నారు. నర్సంపేట, గోధుమలు వియం [illegible] కలిగిన పట్టణాలకు అధికారులే తూకాలు పెట్టుచున్నారు.

ఈ విధముగా ఆరోపణలు వినుచున్నారు. ఇట్టి పరిస్థితిలో ఆయన భారతదేశానికి తిరిగి వస్తారా అనేది అనుమానాస్పదమని శ్రీ చాగ్లా అన్నారు.

రేపు కార్మికుల సమ్మె నివారించడానికి కేంద్రమంత్రి ప్రయత్నం

బొంబాయి, ఆగస్టు 7 (యు.ఎన్.ఐ)

రేపు కార్మికుల సమ్మెను నివారించే విధంగా మాట్లాడవలసిందిగా రావు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జి.డి. కపూర్‌ను, అధ్యక్షుడు శ్రీ వి. వి. గిరి కార్మిక మంత్రి శ్రీ మోతీ ఛత్రీకి ఆహ్వానించారు.

ఈ చర్చలు రేపు జరుగుతాయి.

ఆగస్టు 10 అర్ధరాత్రి నుండి దేశంలోని అన్ని రేవులలోనూ రెండులక్షల మంది కార్మికులు సమ్మె చేయడానికి సన్నాహాలు తీసుకుంటున్నారు.

ప్రజావాణి

గ్రామీణ వైద్యుల స్థితిగతులు

ఆర్యా!

గ్రామీణ ప్రాంతంలో గల రూరల్ డిస్పెన్సరీలలోపనిచేయుచున్న వైద్యులు చక్క ఆర్గనైజేషన్ నిబంధనలకు లోబడి రంగప్రవేశ్టు సిద్ధముపై పనిచేయుదురు. యితర స్థానిక సిబ్బందిపై త్రిప్పించుఉద్యోగ నిబంధనలు వీరికి వర్తించవు. వీరికి పదోన్నతులు లేవు. జీతాలు ఉండవు. వీరికి ఇచ్చునది సహాయ వేతనము. (జీతము కాదు) వీరికి ప్రావిడెంటు ఫండు యింక్రిమెంటు. ఏ యితర సౌకర్యములు వుండవు. సెలవులు ఏమీ ఉండవు. సంవత్సరములో 15 రోజులు సెలవలో లేవు 11 రోజులకు ఒకరోజు ఎరగ్రేటీవు కలవు. గ్రామీణప్రాంతములలో ఏవిధమయిన సౌకర్యములుండవు. ఎగ్రిమెంటు ప్రకారము డిస్పెన్సరీ పెట్టుటకు ఉచిత స్థిరంగు యివ్వవలయును. తేనిచో నెలకు రు. 25/- లోపడిన అద్దెకు సదరు పంచాయితీ సమితి యివ్వవలెను. దేశ పరిస్థితులకు అనుగుణ్యముగా యితర సిబ్బందికి వేతనము పెంచినప్పుడు వీరికికూడా యిచ్చు సహాయ వేతనమును పెంచవలెను. మండలకు రు. 2000/- లు సంవత్సరమునకు యివ్వవలెను. చిల్లర ఖర్చుల నిమిత్తము నెలకు రు. 10/- యివ్వవలెను.

దుర్భిక్ష పరిస్థితి ఆంధ్రప్రాంతములలోగల వీరికి జరుగు అన్యాయము ప్రాయవలసినకారు. సంచాయితీ సమితి అధ్యక్షులు వారివారి పలుకుబడిని ఉపయోగించుచూ వీరిని వారి యిష్టానుసారము ఒకచోటనుంచి మరియొకచోటుకు బదిలీచేయుట, ఉద్యోగము నుంచి తొలగించుట చేయుచున్నారు. వీరిని బదిలీ చేయవలయునన్న, తొలగించవలయునన్న ముందుగా ప్రభుత్వము అనుమతి తీసుకొని తగిన కారణములున్నచో చేయవలయును. అట్లు కాక వారి యిష్టప్రకారముచేసి తరువాత ప్రభుత్వము అనుమతి పొందుట జరుగుచున్నది. వీరినివారి యిష్టమువచ్చినట్లుబదిలీలు తొలగింపులు చేయుచున్న వీరికి గ్రామీణ ప్రజలయందువున్న మంచిఅభిప్రాయము నశించి వీరుగ్రామీణ ప్రజలకు వైద్యసౌకర్యము చేయలేకున్నారు. రూరల్ మెడికల్ స్కీము ప్రాధాన్యత నశించుచున్నది.

1961లో వీరికి లోగడయిచ్చుచున్న సహాయ వేతనము రు. 90 నుంచి రు. 120కి పెంచినారు. దానిని 1-11-61 నుంచి అమలు జరపవలసి యుండగా 1-4-64 నుంచి మాత్రమే యిచ్చి (కొంతమందికి) వీరియెడ ప్రభుత్వము అన్యాయము జరిపినది. అన్న తరగతులు సిబ్బందికి జి. ఒ. నెం. 1182 ప్రకారము 1-11-61 నుంచి యిచ్చి వీరికి మాత్రము 1-4-64 నుంచి యిచ్చుట చాలా అన్యాయము 1-11-61తరువాత ప్రభుత్వము అన్ని తరగతులవారికి వేతనమును సవరించి నప్పుడు వీరికి అనుగుణంగా పెంచుతూ వీరికి ఏవిధమయిన మార్పు చేయకుండుట చాలా శోచనీయమయిన విషయము. వీరు ప్రభుత్వమునకు విన్నవించుకొనగా మీరు పార్టు టైము కాంట్రాక్టు పద్ధతులమీద పని చేయుచున్నారు కాన మీకు పెంచలేమని ప్రాయుచున్నారు వీరుగ్రామములలో వైద్యసేవచేయుచూ భార్య పిల్లలను పోషించుటకుసరిపడు వేతనములు లేకపోవుట వలన వీరు ప్రభుత్వమువారు వారి అనేక కార్యక్రమాలు చూచుటకు, ప్రజలకు సేవ చేయుటకు కలగచేయవలసినది.

రు. 2000/-లు మండలం మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వము జి. ఒ. నెం. 171లో ఆదేశములిచ్చియుండగా ఆ ప్రకారము ఏ మండలాలకు నిధులు అందించుటలేదు. కొన్ని నెలలలో నిరవధ్యరములు నుంచి మండలనిధి యివ్వలేదు. యిచ్చినచోట రు. 400ల నుంచి రు. 2000ల వరకు వారి యిష్టానుసారము మంజూరు చేయుచున్నారు. అన్ని మండలములలో మండలాన ఏకక వారి వారి పేరు ప్రకారము చేయుచున్నారు. మండలము పేరుపై ఏమీ ఏమీ చేయగలరు. ప్రజలకు వైద్యసౌకర్యము అందించుట.

వీరికి ఉచిత సౌకర్యములగల యిల్లు యివ్వవలెను. అటు లభ్యముకాకపోతే నెలకి రు. 5లకు తక్కువ అద్దెకు యివ్వవలయును. ఆరోగ్యవ్యయము. వీరికి యిచ్చు స్టాఫ్ నర్సుల

"ఇస్కస్" మహాసభలకు గుంటూరులో సన్నాహాలు

హైదరాబాద్, ఆగస్టు 7

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం (ఇస్కస్) 8వ అఖిలభారత మహాసభ 1967 నవంబరు 24, 25, 26 తేదీలలో గుంటూరులో జరుగుతుంది. ఈ మహాసభ, భారత - సోవియట్ స్నేహ చరిత్రలో అత్యంత ముఖ్యమైన సంఘటనలలో ఒకటి అవుతుంది.

మహత్తర సంఘటన కాబోయే ఈ మహాసభకు సన్నాహాలప్పుడే చురుకుగా సాగుతున్నాయి. ఆంధ్రరాష్ట్రంలో యీ మహాసభ జరగడం ఇదే ప్రథమం కావడంతో ఆంధ్రులలో సంచలనం కలుగజేస్తోంది. విశాల ప్రాతిపదికపై అన్ని వర్గాలవారికీ ప్రాతినిధ్యంవుండే ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి దానికి ప్రధాన పోషకులు. ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ డి.ఎస్. రెడ్డి, అధ్యక్షులు. ఆ కమిటీ కార్యనిర్వాహక వర్గంలో 34 సభ్యులున్నారు. ఆహ్వాన సంఘంలో మొత్తం ఒక వంద మంది సభ్యులున్నారు. వారిలో ఆంధ్రదేశానికి చెందిన ప్రఖ్యాత డాక్టర్లు, ప్రముఖ న్యాయవాదులు, విఖ్యాత సాహిత్యవేత్తలు, ప్రఖ్యాత సినిమా నటులు వున్నారు.

ఒకఇంటర్వ్యూలో యీ వివరాలన్నీ ఇస్తూ, ఇస్కస్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆహ్వాన సంఘ కార్యదర్శులలో ఒకరు అయిన శ్రీ కాట్రగడ్డ రంగయ్య ఈ మహాసభకు 4-5 వందలమంది ప్రతినిధులువస్తారని ఆశించబడుతోందని చెప్పారు శ్రీ కె.పి.ఎస్. మీనన్ శ్రీమతి అరుణ అసఫ్ అలీ, శ్రీ వి. కె. కృష్ణమీనన్ శ్రీ కె. డి. మాలవియా, శ్రీ అచ్యుత్ అరోరా, శ్రీ బలరాజ్ సహ్ని, శ్రీ మోహన్ కుమార మంగళం, మొదలైన ప్రముఖ నాయకులు యీ మహాసభలో పాల్గొంటారు.

భారతదేశంలోని సోవియట్ రాయబారి, భారతదేశంలోని సోవియట్ కాన్సులేటులఅధికారులు, భారతదేశంలో నిర్మింపబడుతూన్న వివిధ ప్రాజెక్టులలో పనిచేసే సోవియట్ నిపుణులు, వివిధ జాతీయ విశ్వవిద్యాలయాలలో పనిచేసే రష్యన్ లెక్చరర్లు కూడా యీ మహాసభకుహాజరవుతారని ఆశించబడుతోంది.

30వేల మంది ప్రేక్షకులు కూర్చోడానికి వీలుగా గుంటూరులో కొత్తగా నిర్మించబడే స్టేడియంలో యీ మహాసభ జరుగుతుంది. ఆస్టేడియంకు శ్రీమతి ఇందిరాగాంధీ వచ్చేవరకూ పాత్రంభోత్సవం చేస్తారు.

సోవియట్ యూనియన్‌లోని సోవియట్-భారత సాంస్కృతిక సంఘం తరపున ఒకప్రత్యేక సోవియట్ ప్రతినిధి వర్గం యీమహాసభకు వస్తుంది ఒకసోవియట్ వైజ్ఞానికబృందం ఈ సభలో పృత్యగ్గాన ప్రదర్శనలిస్తారు.

ఈ మహాసభకు ముందు, దానికి తోడుగా, వివిధ రాష్ట్ర ఇస్కస్ సంఘాలు తమ తమ మహాసభలను జరుపుకుంటాయి. ఏలూరు పట్టణ ఇస్కస్ శాఖ జిల్లాస్థాయి మహాసభ కొద్ది వారాలక్రితమే జరిగింది. దానికి డాక్టర్ వి తిలక్ డాక్టర్ బి. వి. ఎల్. ఎన్. రాజు, ఆంధ్రరాష్ట్ర ఇస్కస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామలింగేశ్వరరావు మొదలైన ప్రముఖులు 500 మంది హాజరయారు. అటువంటి మహాసభనే మరొకటి హైదరాబాద్‌లో ఆగస్టు 27వ వారంలోగాని, మూడవ వారంలోగాని జరుగుతుంది. అందుకోసం 125 మంది కార్యకర్తలతో కూడిన ఆహ్వాన సంఘం ఒకటి ఏర్పాటు చేయబడింది. తమిళనాడు ఇస్కస్ మహాసభ వెల్లూరులో సెప్టెంబరు నెలలో జరుగుతుంది.

ఇవేగాక, సంస్కృతిక సాంస్కృతిక సంఘాలు జాతీయ సంఘాలు కూడా ఇస్కస్ 8వ అఖిలభారత మహాసభకు సంబంధించి ప్రజలలో ప్రచారంచేయడానికి ఉపయోగించు కొనబడతాయి. ఆగస్టు 15వ తేదీన జరిగే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో విజయవాడలో "భారత-సోవియట్ సంబంధాలు" అనే విషయమై ఒక గోష్ఠి ఏర్పాటు చేయబడుతుంది. అందులో పాల్గొనే శ్రీ శ్రీ, ప్రముఖ సినీ నటులైన శ్రీ గుమ్మడి మొదలైన వారు పాల్గొంటారు. సెప్టెంబరులో రాజమండ్రిలో మూడువారాల పాటు జరిగే పుష్కర ఉత్సవాలలో ప్రత్యేక సోవియట్ చిత్ర చిత్ర ప్రదర్శనలు ఏర్పాటుచేయబడతాయి. "యువతులు" "నీ రక్తమే" "సంవత్సరంలో తొమ్మిది రోజులు" అనే సోవియట్ కథాచిత్రాలు తెలుగు రూపంలో కూడా ప్రదర్శింపబడతాయి.

సోవియట్ దినోత్సవం, సోవియట్ విజ్ఞానవిధానాన్ని గురించి రెండు వారాలు విశ్వవిద్యాలయాన్ని గురించి తరచు ప్రదర్శనలుకూడా ఏర్పాటు చేయబడతాయి. ఆంధ్రప్రదేశ్, అఖిలభారత సోవియట్ రిపోర్టర్ల సంఘం రాష్ట్రాలుగాప్రకటించబడ్డాయి. దానిని పురస్కరించుకుని అఖిలభారత రిపోర్టర్లను గురించి తెలియచేస్తూ సోవియట్ చలనచిత్రం ఆంధ్రదేశమంతటా ప్రదర్శింపబడుతుంది. సోవియట్ అఖిలభారతీయ సంఘం గురించి ఒక చిన్న పుస్తకం కూడా తెలుగులో ప్రచురింపబడుతుంది. అఖిలభారతీయ రచయితల సంఘం ఏర్పాటుని ఆశించబడుతోంది.

ఇప్పుడు 8వ అఖిల భారత మహాసభ

వారసత్వ దోషాలను నివారించడం సాధ్యమేనని నిర్ధారణ

నుదార్లను, ఆగస్టు 7 (యు.ఎస్.ఐ.)

మనుషులలో ఆశ్చర్యకరంగా పర్టిబాక్ లోపాలను సవరించడం సాధ్యమేనని శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. ప్రత్యేకరకపు లోపాలు (అమినో ఆమ్లాలు సృష్టించే సంబంధిత కణాలు) ను సంబంధిత ఎంజైమ్ ద్వారా అదే సాధ్యమని వారు భావిస్తున్నారు. ఇంగ్లండ్ అమెరికాలలో పరిశోధనలు జరుగుతున్నాయి.

వాల్వర్హాంప్టన్ యూనివర్శిటీ శాస్త్రజ్ఞులు లక్షల సంవత్సరాలుగా ప్రయోగాలుచేసిన ఒకప్రక్రియ ద్వారా మార్పుచేసే పద్ధతి కనిపెట్టారు.

అట్లే పరిశోధనలు చురుగ్గా జరిగితే కణాలు ప్రక్రియను కంట్రోలుచేసే అవకాశం లభిస్తుంది. పాలిపుట్టుకకు సంబంధించిన సరళక వివరాలను అర్థంచేసుకోటానికి కూడా ఇది తోడ్పడుతుంది. మనుషుల సృష్టిగాని, ఇతర జీవకోటి సృష్టిగాని బహువిధమైన దశలలో జరిగింది. ప్రతి జీవిలోనూ ఉండే జీన్ల రహస్యం సంఖ్యపరంగా ఉంటుంది. జీవకణాల అవయవాలను నిర్మయించేది ఈ జీన్లే. అన్ని జీవకణాలలోనూ ఉండే జీన్లు ఒకవిధంగా ఉన్నప్పటికీ కొన్ని జీవకణాలు శరీర నిర్మాణంలోనూ, మరికొన్ని శేష నిర్మాణం వంటి వాటిలోనూ ఎంతో పనిచేస్తాయి అనేది ప్రధాన సమస్య.

ఈసమస్యకు దశాబ్దాలుగా శాస్త్రజ్ఞులను పరిస్తున్నది. 1961 లో ఇద్దరు ఫ్రెంచి ఒక శాస్త్రజ్ఞులు, హోర్కోయిస్ జాకబ్ మోనాడ్ (పారిస్‌లోని పాస్చ్యూర్ ఇన్‌స్టిట్యూట్‌కి చెందినవారు) ఈ విషయంలో పరిశోధనలుచేసి ఒక నిర్ణయానికి వచ్చారు. వీరిద్దరికీ 1965 లో వైద్య శాస్త్రములో నోబెల్ బహుమతి లభించింది. వీరు చెప్పినదిది: ఒక్కొక్క జీవకణంలో పలు రకాల జీన్లు ఉంటాయి. వీటిలో రెగ్యులేటర్ జీన్లు అనేవి కొన్ని ఉంటాయి. ఇవి ఇతర రకాల జీన్ల ప్రక్రియను కంట్రోలు చేస్తుంటాయి.

ఈ సిద్ధాంతాన్ని అనుసరించి ముమ్మరంగా పరిశోధనలు జరిగాయి. చివరకు హార్వర్డు శాస్త్రజ్ఞులగు వాల్టర్ గిల్బర్ట్, బెనోమిల్లర్ - హిల్, మార్క్ బాషిన్‌లు పైసంగతి తేల్చారు.

ఈ పరిశోధకులు తెల్పిన విషయం ఆధారంగా మనుషులలోపాటు, పెద్ద పెద్ద జీవాలలో జీవకణాల కంట్రోలు ప్రక్రియ ఎలా జరుగుతుందో, ఈ కంట్రోలు పనిచేయనప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోటానికి ప్రయత్నిస్తున్నారు.

గూడూరు అర్బన్ బ్యాంక్ ఎన్నికలు

గూడూరు, ఆగస్టు 7

గూడూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలు ఇటీవల ఎలక్షన్ ఆఫీసర్ శ్రీ సి. వెంకటకర్మ పర్యవేక్షణలో జరిగాయి.

డైరెక్టర్లుగా శ్రీయుతులు ఎన్.వి. బాలకృష్ణారెడ్డి, కె. జానకిరామరెడ్డి, డి. భాస్కరరెడ్డి, పి.వి. రాఘవయ్య, ఎ. ఆదినారాయణశెట్టి, వై. వి. శేషయ్య, సయ్యద్ హమీద్ సాహెబ్, ఎస్.వి. బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన గత శనివారంనాడు డైరెక్టర్ల సమావేశం జరిగింది. శ్రీ డి. భాస్కరరెడ్డి అధ్యక్షుడుగా పి.వి. రాఘవయ్య కోశాధిపతిగా ఎన్నికైనారు.

బాబాసాహెబ్ హాస్టల్ విద్యార్థిసంఘ ఎన్నికలు

మిర్జాలగూడ, ఆగస్టు 7

మిర్జాలగూడలోని బాబాసాహెబ్ విద్యార్థి వసతిగృహం విద్యార్థులు ఆగస్టు 6వ శ్రీ ఆర్. శివాజీ అధ్యక్షతన సమావేశమై దిగువ వారిలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

గౌరవ్, బాలయ్య బి. వెంకటేశయ్య, బాబు జి. సత్యనారాయణ జి. లక్ష్మాదగిరి ఫలనిపెలు రఘువేయు గోపీనాథ్, హనుమప్ప, నర్సింగ్ రావు దేవకాలు, రాంమూర్తి.

నిజామాబాద్ మహిళా కళాశాల విద్యార్థినుల సమ్మె

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాద్, ఆగస్టు 7

నిజామాబాద్ మహిళా కళాశాల విద్యార్థినులు ఆగస్టు 4 నుండి సమ్మె చేపట్టారు. ప్రిన్సిపాల్ ను, వసతి గృహ విద్యార్థినులను ఉద్దేశించి [illegible] కొంటుండం సమ్మెకు కారణం. [illegible] వసతి గృహంలో [illegible] సమ్మె విరమించారా లేదా అనే విషయం తెలియలేదు. [illegible] ప్రిన్సిపాలు ప్రకటించారు.

పెంక్ వైఖరి దృష్ట్యా సరిపద్దు సమస్య పరిష్కారం అసాధ్యం

విదేశాంగ మంత్రి చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (యు.ఎన్.ఐ)

లండియా చేసే ప్రతి ప్రతిపాదనను వ్యతిరేకించడమే పాకిస్తాన్ విధానమైనందున సరిహద్దు సమస్య పరిష్కారం అసంభవమైందని విదేశాంగ మంత్రి శ్రీ చాగ్లా నేడు లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

1965 నుండి పాకిస్తాన్ అక్రమ ఆక్రమణలో ఉన్న కశ్మీర్ - సిల్హట్ రంగంలోని భూభాగాన్ని తిరిగి వశపరచుకోవడానికి ప్రభుత్వం తగు చర్యలను పరిశీలిస్తోందని శ్రీ లక్కర్ సురి కొందరు సభ్యులు ప్రశ్నించారు. పాక్ వైఖరి దృష్ట్యా చర్యలు సాగడంలేదని మంత్రి వివరించారు.

రాక్‌ఫెల్లర్ సంస్థ సహాయం

న్యూయార్క్, ఆగస్టు 7

రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ 1966లో ఇండియాతోసహా ఆరు ఆసియాదేశాలకు 17,50 000 డాలర్లు (1 31,25,000 రూపాయలకు సమానం) సహాయం చేసింది. వ్యవసాయం, విద్య జనాభా నియంత్రణ రంగాలలో ప్రగతి సాధించటానికి ఈ సహాయం తోడ్పడినట్లు రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ వార్షిక నివేదికలో పేర్కొనబడింది.

ఇండియాలో అమలు జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ఇందులో హెచ్చు సహాయం లభించింది.

ఈ సంస్థ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం "మధ్యాధ నివారణ" అని 1963లో ఈ ఫౌండేషన్ ప్రకటించింది. గత సంవత్సరం ఇందుకు గాను సమీప ప్రాచ్య దక్షిణాసియా దేశాలకు 86 లక్షల డాలర్లు కేటాయించటం జరిగింది.

ఈ రంగంలోనే ఇండియాకు అధికంగా లాభించింది.

ఇండియాలో వ్యవసాయ శాస్త్రాల అభివృద్ధి కార్యక్రమానికి 3 46,250 డాలర్లు (25,96,875 రూపాయలు) కేటాయించింది. ఆసియా కారప్ కార్యక్రమానికి 50,000 డాలర్లు (375,000 రూపాయలు) కేటాయించింది.

ఇండియాలో జొన్న లు, తృణ, ధాన్యాలు ఉత్పత్తిలో జెనెటిక్ వాతావరణ సంబంధమైన పరిశోధనలు నిర్వహించటానికి ఈ నిధులు ఉపకరిస్తాయి. న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధన సంస్థలో ఇందుకు లేబులేటరీ పరిశీలనలు జరుగుతాయి. అక్కడ శాస్త్రజ్ఞులు సుమారు 7800 జొన్న రకాలను పరిశీలించటానికి వీలున్నది.

అంతర్ ఆసియా కారప్ కార్యక్రమం. ఇండియాలో రాక్‌ఫెల్లర్ ఫౌండేషను అమలు జరుపుతున్న కో-ఆపరేటివ్ వ్యవసాయం నుంచి అవతరించినట్టిదే. ఈ కార్యక్రమం పరంగా ఇప్పుడు తాయ్‌లాండు, ఫిలిప్పిన్స్, నేపాల్, పాకిస్తాన్, మలేసియాలలో కూడా పరిశోధనలు జరుగుతున్నాయి.

గత సంవత్సరం ఈఫౌండేషన్ భారత వ్యవసాయ కార్యక్రమానికి 3,23,633 డాలర్లు (24,27,345 రూపాయలు) లండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో పరిశోధనకు 487,568 డాలర్లు (30,56,760 రూపాయలు) పూనాలోని సూక్ష్మజీవులపరిశోధనా కేంద్రానికి 55 004 డాలర్లు 4 19,955 రూపాయలు ఖర్చుపెట్టింది. ఇంకా ఢిల్లీ విశ్వవిద్యాలయంలో భారతీయ పాశ్చాత్య సంగీత సాదృశ్య పరిశీలన మొదలు తిరువనంతపురంలో సర్వింగు స్కూలులవంటివి దాకా అనేక కార్యక్రమాలకు ఈ ఫౌండేషను సహాయం చేసింది. ఒక్క ఇండియాలోనే ఫౌండేషను 16 95,000 డాలర్లు 1,27,12 1,27,12,500 రూపాయలు ఖర్చు పెట్టింది. అమెరికా, మెక్సికో, కొలంబియా దేశాలలో ఈ సంస్థ పెట్టించిన సుమారుగా ఇది బాస్తి.

ఇంకా ఈ సంస్థ భారతీయ విద్యార్థులకు స్కాలర్ షిప్పుల రూపంలో మొత్తం 3 66,868డాలర్లు27,51 510 రూపాయలు) ఇచ్చింది.

రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ పనిచేస్తున్న మరొక ప్రధాన రంగమగు జనాభా నియంత్రణకు గత సంవత్సరం 38లక్షల డాలర్లు కేటాయించింది.

ఈ రంగంలో రాక్‌ఫెల్లర్ సంస్థ ఆధ్వర్యాన్ని లాస్ అమెరికాలో భారీయెత్తున పరిశీలనలు జరుగుతున్నాయి. న్యూఢిల్లీలోని భారత వైద్య పరిశోధన సంస్థ కాలూటా రిబొజక్రిన్ విజయాలకు విశాఖపట్నానికి 1080 డాలర్లు (14475 రూపాయలు) విలువగల రెండళ్ళ గ్రాంటులు ఇచ్చింది.

రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ 1913లో స్థాపించబడింది. "ప్రపంచ వ్యాప్తంగా మానవజాతి సంక్షేమం" దీని లక్ష్యం. అమెరికాలో రాక్ఫెల్లర్ ఫౌండేషను తరువాత ఇదే పెద్ద విశదీకరణ సంస్థ. తన [illegible] సంవత్సరాల మానవసేవా కార్యక్రమాలలో. మానవుని విజ్ఞానాన్ని [illegible] పెంచటానికి [illegible] 10 లక్షల [illegible]

గూడూరులో ధర్మరాజ స్వామిబ్రహ్మోత్సవాలు

గూడూరు, ఆగస్టు, 7

గత జూలై 9 నుండి 21వ తేదీవరకు ధర్మరాజస్వామి దేవాలయబ్రహ్మోత్సవాలు జరిగినవి.

18 సంవత్సరాలకు ఒక సారి జరిగే ఈ ఉత్సవాలకు జిల్లా లోని వివిధ ప్రాంతాలనుండి వందలాదిమందిప్రజలు వచ్చారు ఉత్సవ సందర్భంగా నిత్యం హరికథలు, పురాణ కాలక్షేపాలు జరిగాయి.

శ్రీ పెమిరెడ్డి రామలింగారెడ్డి నాయకత్వాన దేవాలయ సంఘం వారు గూడూరు దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎ. ఎల్. నరసింహయ్య సహకారంతో ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు.

జనగామ బ్లాక్‌లో ముగ్గురు సర్పంచుల తొలగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

రఘునాథపల్లి, ఆగస్టు 7

జనగామ బ్లాక్ లోని ఇలేపాపురం సర్పంచ్ శ్రీ యాదగిరయ్య గోవర్ధనగిరి సర్పంచ్ శ్రీ బ్రహ్మయ్య ఖానాజీపేట సర్పంచ్ శ్రీ చెరకు మల్లయ్య పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారన్న నేరంపై వారిని ప్రభుత్వం తొలగించి మళ్లీ ఎన్నికలు జరుపుతున్నట్టు తెలియ వచ్చింది.

ఉత్తర వియత్నామ్‌తో ఇండియా వాణిజ్యం

విధానాలు మార్చుకోనవసరంలేదని చాగ్లావివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (యు.ఎన్.ఐ)

ఉత్తర వియత్నామ్‌తో వ్యాపారం సాగించరాదా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని మార్చుకోవలసిన అవసరం కానరావడం లేదని విదేశీవ్యవహారాల మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పినప్పుడు కమ్యూనిస్టు సభ్యులు చెక్కుమంది ఆక్షేపణ లేవదీశారు.

1966నుండి ఉత్తర వియత్నామ్‌లో వ్యాపారం మానివేశామనీ, వియత్నామ్‌కు పంపిన వస్తువులను కమ్యూనిస్టులైనాకు సరఫరాచేసి ప్రయోజనం ఉన్నదుపట్ల యీ చర్య గైకొన్నామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వివరించి చెప్పారు.

అమెరికా సహాయక సంస్థ సమితిలో సంబంధం గల సమస్యల కారణాన పై 1966 జనవరిలో విధించిన ఆంక్షలకూ దీనికీ ఏమీ సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు.

న్యూఢిల్లీ వాణిజ్యం పై ఎట్టి ఆంక్షలు లేవని శ్రీ చాగ్లా చెప్పారు. ఏ దేశానికి కూడా ఇండియా ఆయుధాలు విక్రయించడం లేదని న్యూఢిల్లీ వార ఎగుమతి చేస్తున్నామని ఆయన చెప్పారు.

ఉత్తర వియత్నామ్‌తో వ్యాపారం చేయవద్దని అమెరికా ఇండియాపై ఒత్తిడి తీసుకువచ్చినప్పటి లేని పక్షంలో హనోయ్‌తో వ్యాపారం నిలిపి వేయవలసిన అవసరం లేదని శ్రీ చాగ్లా అన్నారు.

ఉత్తర వియత్నామ్ నుండి వస్తువులను తైవాన్ చేరవేయడానికి ఎంత అవకాశం ఉన్నదో, నేపాల్ నుండి చైనాకు చేరవేయడానికి కూడా అంతే అవకాశం ఉన్నదని ఆయన వాదించారు.

ఉత్తర వియత్నామ్‌తో వ్యాపారం వల్ల చైనాకు లాభం సమకూరుతుందనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం తన విధానాన్ని ప్రస్తుతం మార్చుకోనవసరంలేదని భావించినదని శ్రీ చాగ్లా చెప్పారు.

అసభ్యకర సాహిత్య విక్రేతలకు 1000 రూపాయల జరిమానా

మూడేసి మాసాల కఠినశిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, ఆగస్టు 7

అసభ్యకర పుస్తకాలుఅమ్ముతున్నారన్న నేరానికి సికింద్రాబాద్‌కు చెందిన పి. సూర్యేశ్వరరావు, సయ్యద్ హమీద్ ఫిష్‌లకు హైదరాబాద్ కుచెందిన జాదర్ నాథ్ అయిదవ సిటీ మెజిస్ట్రేటు ఒక్కొక్కరికి రూపాయల జరిమానా, మూడేసి నెలల కఠినశిక్ష విధించారు.

"మిథు"పాసిన పుస్తకాలలోభాలా అసభ్యకరమైన వర్ణన ఉన్నట్టు ప్రాసిక్యూషన్ వారు చెప్పారు.

ఇట్టి అసభ్యకరమైన పుస్తకాలు ఎవరు వారిని, ప్రింటర్లను, పబ్లిషర్లను కూడా శిక్షించాలని మెజిస్ట్రేట్ అభిప్రాయం పడ్డారు.

[illegible] శ్రీ [illegible] పుస్తకాలను అమ్మకం జరిపినట్లు [illegible]

మంత్రుల పర్యటన

ఆర్థిక మంత్రి శ్రీ కోటం సిద్ధారెడ్డి కృష్ణాజిల్లా పర్యటన కార్యక్రమాన్ని ఆగస్టు 16వ తేదీన వాయిదా వేసుకున్నారు. అయితే తూర్పుగోదావరిజిల్లాలో మాత్రం తొలుత కార్యక్రమం ప్రకారం ఆగస్టు 8 సు. 10 రోజు పర్యటిస్తారు.

ప్రకాశం, సర్వోదయ శాఖల మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ఆగస్టు 9వ తేదీ ఉదయం 9-00 గంటలకు విజయవాడలో విశాఖపట్నం వెళ్తారు. తదుపరి పాలకొల్లు, శ్రీకాకుళం శ్రీకాకుళం [illegible]

అనర్హత వేటు

[illegible]

విజయవాడలో ఒకవిద్యార్థి హత్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ ఆగస్టు 7

స్థానిక భావనారాయణ కళాశాల విద్యార్థిని ఆగస్టు 6వ తేదీ రాత్రి ఎవరో కొట్టిచంపారు. మృతుని సోదరుడు శేషగిరికి కూడా బాగా గాయాలు తగిలాయి. ఈ సందర్భంలో పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.

సంగారెడ్డి విద్యార్థి సంఘ ఎన్నికలు

సంగారెడ్డి, ఆగస్టు 7

సంగారెడ్డి ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘానికి కె. ముల్లయ్య అధ్యక్షుడుగా సలావుద్దీన్ కార్యదర్శిగా, అల్తాఫ్ హుసేన్, జాన్, సురేందర్ రావ్, టి. అజయ్య రాజేశ్వరరావు మోహన్ ఇతర శాఖల కార్యదర్శులుగా ఎన్నికైనారు.

శిస్తు హెచ్చింపుపట్ల నిరసనగా ఉద్యమం

ఈనెల 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన జరపాలని స్వతంత్రపార్టీ నిర్ణయం

విజయవాడ, ఆగస్టు 6 (పి.టి.ఐ)

భూమిశిస్తు హెచ్చింపుచర్యతీరికిస్తూ ఈనెల 16వ తేదీ నుండి 23వ తేదీవరకు రాష్ట్రవ్యాప్తంగా 'నిరసన వారం' జరపాలని స్వతంత్రపార్టీ రాష్ట్రశాఖ నేడు రమ పార్టీ కార్యకర్తలకు జిల్లా శాఖలకు, గ్రామశాఖలకు పిలుపు ఇచ్చినది.

స్వతంత్రపార్టీ రాష్ట్రశాఖ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై అమోదించిన తీర్మానంలో రమ పార్టీ కార్యకర్తలకు పై విధంగా విజ్ఞప్తి చేసినది.

రైతుల ఆదాయాన్ని ఆర్థిక స్థోమతను దృష్టిలో పెట్టుకొనకుండా భూమిశిస్తు హెచ్చింపునకు ప్రభుత్వం పూనుకున్నదని భూమిశిస్తు రద్దు చేస్తానని కాంగ్రెసు పార్టీ చాలా కాలంగా చెబుతున్నదనీ, భూమిశిస్తు రద్దు సమస్యను ఎన్నికల తరువాత పరిశీలిస్తానని ముఖ్యమంత్రి ఎన్నికలకు పూర్వం ప్రకటించి యున్నారనీ భూమిశిస్తు హెచ్చింపునకు పిలుపు తీసుకొని రావడంద్వారా ఆయన విశ్వాస ద్రోహానికి పూనుకున్నారని ఈ తీర్మానంలో వివరించారు.

జొన్నకు ఇంతకు ముందు లేని సరికొత్త రకమైన రక్షణ!



టాటా పైసన్ ఉత్పత్తి

రోగోర్ మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమిసంహారిణి

రోగోర్ అనేక వందలకు, ఇంతకుముందుకంటే వరకొత్త రకమైన రక్షణ నిస్తుంది. ఆకులు, చేళ్ల ద్వారా అది పీల్చుకోబడి మొక్క పనపు ప్రవాహంలోకి పోవును. అది మొక్కలో రెండు వారములు వుంటుంది. ఈ సమయంలో మొక్కయొక్క పనపు ప్రాగే ఏ కీడు క్రిములైనా నశిస్తాయి. రోగోర్ సరళతరమైన క్రిమి సంహారిణి-మనుష్యులకు హానికరమైనది కాదు.

అత్యంత విస్తృతమైన, అధిక ప్రభావమైన క్రిమి సంహారిణుల కొరకు భారతీయ వ్యవసాయదారులకు బాగా పరిచితులైన టాటా పైసన్ ఇండస్ట్రీస్ భారతదేశంలో రోగోర్‌ను తయారు చేయుటకు ప్రత్యేక ఫ్యాక్టరీని నిర్మించింది.

మీ జొన్న వందలకు-మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమి సంహారిణి-రోగోర్‌ను వాడండి...అధికంగా, ఉత్తమమైన పంటలు పండుతాయని నిశ్చయపరచుకోండి.

ROGOR

® ROGOR is a registered trade mark of Montecatini, Milan, Italy.

భారతదేశమంతటా రాలీస్ ఇండియా లిమిటెడ్ నుండి లభించుచున్నది

"మీ కుటుంబ ఆరోగ్యముకోసం విటమినులు మరియు ఖనిజములు అవశ్యకం.

ఇవి చాలినన్ని వారికి లభించుచున్నవా?



క్రొత్త విమ్‌గ్రన్® మల్టివుల్ విటమినులు-ఖనిజముల బిల్లలు!

విటమినులు మరియు ఖనిజముల లోటు మీ కుటుంబ ఆరోగ్యమును పాడుచేయును. ఆలసట, జబ్బు, ఆకలి మందం, చీరపము, చర్మవ్యాధులు మరియు పళ్ల జబ్బులు...ఇవి ముఖ్యమైనవి విటమినులు మరియు ఖనిజముల లోటు వల్ల సామాన్యంగా సంభవించుచుండును.

ఆహార శాస్త్రజ్ఞులు శ్రద్ధతో యోచించి తయారుచేయబడు ఆహారములందు పరిపాకము ఇంకా ఈ విటమినులు, ఖనిజములను గురించి తరచు లోపం కలుగును. ఘనమైన, పుష్టికర ఆహారమందలయు సంతులితమైన ఆహారము కానేరదు. అనేక విధాల ఆహారములందు విటమినులు ఖనిజముల లోటు వుండును, అట్టి సందర్భంలో మీ కుటుంబము ముఖ్యావశ్యకమైన విటమినులు, ఖనిజములు అన్నియు—సరియైన మోతాదులలో పొందుచున్నారని మీరు ఎట్లు నిర్ధారణ చేయగలరు ?

మీ కుటుంబములో ప్రతి ఒక్కరికీన్ని ఈ ముఖ్యావశ్యకమైన పుష్టికర పదార్థములను వారికి కావలసిన మోతాదులో రూపేణా లభించుచుండుటకు వారికి విమ్‌గ్రన్-స్క్విబ్ మల్టివుల్ విటమినులు - ఖనిజముల బిల్లలను ఇవ్వండి. రోజుకి ఒక్కటి ఈ ఆరోగ్యకరమైన అలవాటును నేటి నుండియే ఎందుకు ప్రారంభించకూడదు ?

విమ్‌గ్రన్‌లో పదకొండు ముఖ్యమైన విటమినులు, ఎనిమిది ఖనిజములు వరుసైన మోతాదులలో వున్నవి. ఎఱ్ఱని రక్తకణములను వృద్ధిపరచి, శక్తిని కలిగించుటకు ఐరన్, ఎముకలను, పళ్లను దృఢముగా నుంచుటకు కాల్షియమ్, జబ్బులను విరోధించే శక్తిని పెంపరచుటకు విటమిను సి మంచి నేత్ర దృష్టికి మరియు ఆరోగ్యవంతమైన చర్మమునకు విటమిను ఎ, ఆకలిని పుట్టించి అంతర్శక్తి పెంపొందించుటకు విటమిను బి12. అంతేగాక మీ కుటుంబ ఆరోగ్యము నిమిత్తం అవసరమైన ఇంకా యితర ముఖ్యమైన పుష్టికర పదార్థములు గలవు.

విమ్‌గ్రన్ ఒక్క బిల్ల ఖరీదు సుమారు 13 పైసలు మాత్రమే. మీ కుటుంబ ఆరోగ్యము కోసం నిజంగా బహు స్వల్ప ఖర్చు. ఈ దినమే విమ్‌గ్రన్ కొనండి—ప్రతి దినమూ విమ్‌గ్రన్ తీసుకోండి.

విమ్‌గ్రన్® విమ్‌గ్రన్ ఒక్క బిల్లే దినమునకు మీకు పుష్టికరం

SQUIBB SARABHAI CHEMICALS

Shilpi SC 256 TEL

ఆదాయంపన్ను బాకీల వసూలులో జాప్యంపై పి. ఎ. సి. విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (యు.ఎన్.ఐ)

ఒక్కొక్క సంవత్సరం గడిచినకొద్దీ ఆదాయం పన్ను బాకీలు మరీ పెరిగి పోతుండటం పట్ల పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తీవ్రంగా విమర్శించినది. ఈ ఆదాయం పన్ను బాకీల వసూలుకు గట్టి చర్యలు తైకొనవలసినదిగా ప్రభుత్వాన్ని కోరినది.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ మూడవ నివేదికను పార్లమెంట్ ఉభయ సభలకు నేడు నివేదించారు. 1965 మార్చి 31వ తేదీ నాటికి 322 కోట్ల 72 లక్షల రూపాయల మేరకు యీ బాకీలు పేరుకుపోయినాయని నివేదికలో వివరించారు.

1964 మార్చిలో 282 కోట్ల. 37 లక్షలు. 1963 మార్చిలో 270 కోట్ల 43 లక్షలు ఉన్న ఆదాయం పన్ను బాకీలు 1965 నాటికి 322 కోట్లకు పెరిగాయని నివేదికలో వివరించారు.

ఈ బాకీలను నిర్వహణ వసూలు చేయడానికి [illegible] పన్నులు పైబడిన పిదప తరువాత బాకీల వసూలు పరిస్థితి క్షీణించిందని నివేదికలో పేర్కొన్నారు.

ఆర్థిక మంత్రిత్వశాఖ ఆదేశంపై ఆదాయపన్ను కమిషనర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక వసూలువిభాగాలు పనిచేస్తున్న తీరును బోర్డు ఆగ్రహంగా గమనించగలదన్న అభిప్రాయాన్ని పబ్లిక్ అకౌంట్స్ కమిటి వ్యక్తంచేసినది.

అప్పీలేట్ అసిస్టెంట్ కమిషనర్లవద్ద విచారణలోనున్న అప్పీళ్ళసంఖ్య విపరీతంగా పెరిగిపోవడంపట్ల కూడా ఈ కమిటి ఆందోళన ప్రకటించినది.

1964జూన్‌లో 64.736 అప్పీళ్ళు విచారణలో ఉండగా. 1965జూన్ 30 నాటికి వీటిసంఖ్య 120,786కు పెరిగినది అప్పీళ్ళను మూడు మాసాలకొకసారి పర్యవేక్షించడానికి పథకం ఏర్పాటైనప్పటికీ అనుకూల ఫలితాలు లభిస్తున్నవి లోతైన పరిశీలించాలని ఈ కమిటి పేర్కొన్నది.

ఈ కమిటి రెండవ నివేదికను కూడా నేడు పార్లమెంటు ఉభయసభలకు సమర్పించారు రెవెన్యూ అంచనాలకు సమాంతరంగా ఆర్థికమంత్రిత్వశాఖ ప్రత్యేక నివేదికనొకటి కోరినది.

ఈ కోడాలు ఈ విధంగా ఉన్నాయి: 1962—63లో 18.24 శాతం, 1963+64లో 10.99 శాతం, 1964—65లో 7.09 శాతం 1964-65లో బడ్జెట్ అంచనాలకంటె ఎక్కువగా 104.78కోట్లు వసూలు అయినాయి.

ఈశాఖ పైకాలపు పన్ను చర్యల ద్వారా భవిష్యత్తులో బడ్జెట్ అంచనాలు మరింత [illegible] ఉండేట్టు చేయడం జరగాలి అని నివేదిక అభిప్రాయపడినది.

ఆదాయం పన్ను [illegible] రాష్ట్రస్థాయి కేంద్ర [illegible] వసూళ్ళకోసం కూడా 1966 సంవత్సరపు రెవెన్యూ వసూళ్ళ [illegible] నివేదిక ఆధారంగా ఉపయోగ అకౌంట్సు కమిటి రెండవ, మూడవ నివేదికలు రూపొందాలి.

1962-66లో సంవత్సరాల మధ్య తక్కువగా మంజూరుచేసిన 1.778 లక్షల రూపాయలలో 457 లక్షలు మాత్రమే వసూలుకావడంపట్ల ఈ కమిటి మూడవ నివేదిక విచారం ప్రకటించింది.

ఈ విషయం ఆడిట్ వేర్కొన్న అభ్యంతరాలు 716 లక్షల రూపాయల మేరకు అంగీకరించినదనీ తరువాత కూడా వసూళ్ళు తక్కువగా జరిగాయని ఈ నివేదిక పేర్కొన్నది.

మిగతా బాకీలు 301లక్షలు త్వరగా వసూలుఅయేటట్టు చూడాలనిప్రత్యేక పన్నులబోర్డును ఈకమిటి కోరింది. కేసులనుగడువు మీదేవరకూ పెండింగులో ఉంచకుండా ఉండరాదని కమిటి పేర్కొన్నది.

శాస్త్ర విషయాలలో అభ్యర్థుల ప్రావీణ్య పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 7

పాఠశాలల్లోనూ కళాశాలల్లోనూ చదువుకొనే విద్యార్థులకు వైజ్ఞానిక శాస్త్ర విషయాలలో ప్రావీణ్యం ఎంత వరకు ఉన్నది తెలుసుకోడానికిగాను పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షాఫలితాలను బట్టి స్కాలర్ షిప్పుల నిమిత్తం అభ్యర్థులను ఎన్నికచేయడం జరుగుతున్నది. బి ఎస్.సి. నుంచి పి. హెచ్, డి. వరకు శాస్త్రవిషయాలలో విద్యాభ్యర్థియనం కొనసాగించే నిమిత్తం అభ్యర్థులను విద్యాపరిశోధన, శిక్షణ వ్యవహారాల జాతీయ సంఘంతాలూకు వైజ్ఞానికశాస్త్ర విద్యావిభాగం ఈసంవత్సరం ఇలా 850 మందికి స్కాలర్ షిప్పులు ఇస్తుంది. ఈపరీక్షలు 1968జనవరి 7వ తేదీన జరుగుతాయి. ఇందు నిమిత్తం దరఖాస్తులు 1967 అక్టోబరు 15వ తేదీలోగా పంపుకోవాలి. అభ్యర్థులు దరఖాస్తుఫారాలు ఆయా విద్యాసంస్థల ప్రధానాధ్యాపకులకు వ్రాసి తెప్పించుకొనవచ్చు. ఆయా విద్యాసంస్థల అధిపతులు 1967 ఆగస్టు 31వ తేదీలోగా విద్యాపరిశోధన, శిక్షణవ్యవహారాల జాతీయ సంఘం, వైజ్ఞానిక శాస్త్ర విద్యావిభాగానికి (మెహరౌలి వీధి, న్యూఢిల్లీ-16)కి వ్రాసి తెప్పించుకోవాలి.

హైదరాబాదు జిల్లాలో ఎక్సైజు వేలములు వాయిదా

హైదరాబాద్, ఆగస్టు7

హైదరాబాదు జిల్లా ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు సంబంధించిన ఎక్సైజు వేలముల కార్యక్రమం ఈ నెల 9వ తేదీనుంచి ఆగస్టు 24వ తేదీకి వాయిదా పడింది.

హిందీ సలహా సంఘ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 7

పార్లమెంటు చేసిన పేర్చేసిన శాసనాలనూ, చట్టబద్ధంగా ప్రభుత్వం రూపొందించిన పేర్చేరు నిబంధనలనూ హిందీలోకి తర్జుమా చేయించడంలో తమకు తగు సలహాలివ్వడానికిగాను, కేంద్ర ప్రభుత్వం, పది మంది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ గోవింద మీనన్. ఈ సలహా సంఘానికి అధ్యక్షుడు. న్యాయసాస్త్ర సంబంధమైన ఉమ్మడి పదజాలాన్ని రూపొందించడం, న్యాయ శాస్త్ర కళాశాలల్లోనూ విశ్వవిద్యాలయాలల్లోనూ ఉపయోగానికి అర్హమైన పాఠ్య పుస్తకాలను తయారు చేయించడం, న్యాయస్థానాల తీర్పు వంటి వాటిని హిందీలో ప్రచురించడం వంటి విషయాలలో కూడా ఈ సంఘం, ప్రభుత్వానికి సలహాలిస్తుంది. ఈ సంఘం ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంటుంది.

కెనరా బ్యాంక్ స్వర్ణోత్సవ సంధర్భంగా నగరంలోని బ్యాంక్ ఆఫ్ కోడ్ బ్రాంచిలో ఆదివారంనాడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రాధులు సుస్థిరాల బ్యాంకును ప్రారంభించినప్పటి దృశ్యం

స్వాతంత్ర్య దినోత్సవం పోటీలు

హైదరాబాద్, ఆగస్టు 7

1967 ఆగస్టు 15వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రభుత్వ పౌరసంబంధ, సమాచారశాఖ, జంట నగరాలకుచెందిన కళాశాల విద్యార్థులకు 12 సంవత్సరాలలోపు వయసుగల పాఠశాల విద్యార్థులకు దిగువ పేర్కొన పోటీలను నిర్వహిస్తున్నది.

కళాశాల విద్యార్థులకు వక్తృత్వ పోటీ "మధ్య ప్రాచ్య వ్యవహారాల విషయంలో భారతదేశం వహిస్తున్న విధానమే మధ్యప్రాచ్య క్లిష్టపరిస్థితులకు పరిష్కారమార్గం" అనే విషయంపై వక్తృత్వపోటీ జరుగుతుంది. ప్రతి కళాశాలనుండి యిద్దరుచొప్పున ఒకరు యీ విధానాన్ని సమర్థిస్తూ, మరొకరు వ్యతిరేకిస్తూ యీ పోటీలో పాల్గొనుటకు అర్హులవుతారు. విజేతలకు పుస్తకాల రూపంలో రు. 25. రు. 15 ల (ప్రథమ, ద్వితీయ బహుమతులు) రెండు బహుమతులు బహూకరిస్తారు.

ఈశాఖ కార్యాలయంలో 1967 ఆగస్టు 12వ తేదీ సా. 5-00 గంటలకు యీ పోటీ జరుగుతుంది.

12 సంవత్సరాలలోపు వయసుగల పాఠశాలవిద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ హిందీభాషలలో లేఖారచనా పోటీ. 10వతేదీ ఉ. 10-30 గంటల నుండి మ. 12-30 గంటలవరకు యీశాఖ కార్యాలయంలో తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ హిందీ భాషలలో లేఖారచనా పోటీలు జరుగుతాయి. పోటీలు నిర్వహించే సమయంలో లేఖారచనకు సంబంధించిన విషయాన్ని తెలియజేస్తారు. 12 సంవత్సరాలలోపు వయసుగల పాఠశాల విద్యార్థులు యీ పోటీలలో పాల్గొన అర్హులౌతారు. ప్రతిభాషలో రెండుబహుమతుల చొప్పున పుస్తకరూపంలో రు. 25. రు. 15ల రెండు బహుమతులు (ప్రథమ. ద్వితీయ) విజేతలకు ఇస్తారు.

12 సంవత్సరాలలోపు వయస్సుగల పాఠశాల విద్యార్థులకు పెయింటింగ్, వాటర్ కలర్, క్రేయాన్ పోటీలు10వ తేదీన మ. 1-30 గంటల నుండి 3-00 గంటల వరకు యీశాఖ కార్యాలయంలో పెయింటింగ్, వాటర్ కలర్, క్రేయాన్ పోటీలు జరుగుతాయి. 12 సంవత్సరాలలోపు వయస్సుగల పాఠశాల విద్యార్థులు మాత్రమే యీ పోటీలలో పాల్గొన అర్హులవుతారు. విజేతలకు పుస్తకాల రూపంలో రు. 25, రు. 15ల (ప్రథమ, ద్వితీయ) రెండు బహుమతులు ఇస్తారు. ఈ పోటీలలో పాల్గొనే బాలలు తమ సొంత పెయింటు, వాటర్ కలర్ స్వయంగా తెచ్చుకోవాలి. పాఠశాల పేరుగల బిజిలాలు పనికి రావు.

అంతర్జాతీయ రంగంలో డాలర్ ఆధిక్యత కోల్పోతున్న సూచన

అమెరికాలో సహా కొన్ని దేశాలకు జూలై నెల నుండి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమవుతుంది. కాని సర్వశక్తివంతమనుకొనే డాలరు మాత్రం ఆ యేటి కాయేడు బలహీనపడుతోంది. నేడది దాదాపు నిండుకత్తిలో పడిందనే చెప్పవచ్చు. 1966-67 ఆర్థిక సంవత్సరానికి అమెరికన్ బడ్జెటులో 100 కోట్ల డాలర్లు లోటు వచ్చింది. ప్రభుత్వపు రుణాలు 32700 కోట్ల డాలర్లకు పెరిగాయి ఆశ్చర్యం ఏమంటే తన సామాజిక వ్యవస్థ, తన ఆర్థిక వ్యవస్థ అందరికీ ఆదర్శప్రాయమైనవని చెప్పుకునే అమెరికాలోనే యీ పరిస్థితి ఏర్పడింది.

ఇప్పుడు ప్రారంభమైన కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ బడ్జెటులోని లోటు 2000 కోట్ల డాలర్లకు పెరగవచ్చునని అమెరికన్ ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. అమెరికన్ ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తం చేస్తున్న ముఖ్యాంశం వియత్‌నామ్ యుద్ధమే నన్నడం లో సందేహం లేదు. అమెరికన్ అధికార లెక్కల ప్రకారమే నిరుటి సంవత్సరం వియత్‌నామ్ యుద్ధానికి 2040 కోట్ల డాలర్లు ఖర్చు చేయబడింది. 1967-68 ఆర్థిక సంవత్సరానికి కూడ దాదాపు అంత మొత్తాన్నే వియత్‌నామ్ యుద్ధం కోసం అమెరికన్ కాంగ్రెసు కేటాయించింది. కాని ప్రముఖ వ్యాఖ్యాతల అభిప్రాయం ప్రకారం ఈ ఖర్చు మరో 50-60 కోట్ల డాలర్లు అధికం కావచ్చు. నిజానికి వియత్‌నామ్‌లో అమెరికా తన సైనిక బలాన్ని ఇంకా ఎక్కువ చేయాలని కోరుతోంది. 1967 ఆఖరుకు తనకు మరో లక్ష మంది సైనికులు కావాలని జనరల్ వెస్ట్‌మోర్‌లాండ్, మాక్ నమారాను డిమాండ్ చేస్తున్నాడు.

వియత్‌నామ్ యుద్ధం అమెరికన్ యుద్ధ పరిశ్రమలు లాభాలు పెచ్చు పెట్టడమే నిజమే. కాని, రోజుకు కోన్ని వేల నిమాజాలు, కొన్ని అసంఖ్య డాలర్లు ధారపోసే విమానాలు ధ్వంసం అయిపోతూనూ పోతే దాని వల్ల అమెరికన్ ప్రజలకు వచ్చే లాభం ఏమిటి? వారి వద్ద నుండి పన్నులు చేసే పన్నుల తోటే కదా ఈ విమానాలన్నీ నిర్మించబడేది? సైనికంగా మాత్రం అమెరికన్ డాలర్లు సర్వశక్తి సంపన్నులనే కట్టుకథ వియత్‌నామ్ యుద్ధరంగంలో ఎగిరిపోయింది. ఎంత పెద్ద మొత్తాలు ఖర్చు అధికంచడం లేదు.

ఆర్థిక ప్రపంచంలో నేడు డాలరు అతిక్రూర కూడా తగ్గింది. దాని ఆధిక్యతను చాలా మంది సవాలు చేస్తున్నారు ఒక వైపున అమెరికా నుంచి బైటికి పోయే బంగారం డాలరును నిర్వీర్యం చెస్తోంది. మరో వైపున దేశంలో పెరిగే ప్రద్రవ్యోల్బణం దాని విలువను తగ్గించి వేస్తోంది. అమెరికన్ అధ్యక్షుని అధ్యక్షతన నెల కొల్పబడిన ఆర్థిక కమిటీ "ప్రద్రవ్యోల్బణ వ్యతిరేక చర్యలు" తీసుకోవలసి వస్తోంది. వాటి ప్రకారం వేతనాలు 3.2 శాతం కంటె ఎక్కువ పెంచడానికి వీలులేదు.

అయినప్పటికీ యీఆర్థిక కమిటీ సరుకుల ధరలను పెరగకుండా అదుపులో పెట్టలేకపోతోంది. ధరలు, ఇళ్ళద్దెలు. వగైరా అన్నీ పెరిగి పోతున్నాయిగనుక వేతనాలు 5-6 శాతం అయినా పెంచబడాలని ట్రేడ్ యూనియన్ సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.

వాస్తవానికి డాలర్ నేడొక చిక్కులో పడింది. దేశంలో డాలరుకున్న 25శాతం బంగారు నిల్వలను రద్దుచేయాలనిఅమెరికన్ ఆర్థికమంత్రి ఫౌలర్ కోరడం యాదృచ్ఛికంగా జరిగేదికాదు. ఫోర్టు నాక్స్‌లోను, ఇతర ఖజానాలలోను వున్న బంగారు నిల్వలు తరిగిపోతున్నాయని ఆయనకు తెలుసు. 1966లోఅమెరికన్ బంగారు నిల్వలు 2కోట్ల 70లక్షల డాలర్లు, 1967 జనవరిలో 3 కోట్ల 30 లక్షల డాలర్లు ఫిబ్రవరిలో 4కోట్ల 30 లక్షల డాలర్లు తగ్గిపోయాయి.

1947లోఅమెరికన్ బంగారునిల్వలు 2456కోట్ల 30లక్షల డాలర్లు అయివుండగా 1967మే నెలాఖరుకు అవి 1321 కోట్ల40లక్షలడాలర్లకుతగ్గిపోయాయి.

ఫ్రాన్సు, గతసంవత్సరం అక్టోబరు నెలవరకూ అమెరికాలోవున్న తనడాలర్లను బంగారంలోకి మార్చుకోలేదు. కాని ఇప్పుడది, దానితోపాటు మరికొన్ని పశ్చిమ యూరపియన్ దేశాలూ అమెరికాలోవున్న తమడాలరు నిధులను చాలావరకు బంగారంలోకి మార్చవలసిందిగా కోరితీరతాడనే అమెరికన్ ఆర్థిక వాయకులకు భయం పట్టుకుంది. విదేశీ యాత్రికులు తమదేశంనుంచి ఇతరదేశాలకు పట్టుకుపోయే డాలర్ల సంఖ్యతో సహా అనేక మొత్తాలమీద అమెరికా ప్రభుత్వం ఆంక్షలను పెట్టింది.

అయితే అమెరికా అప్పటికీ చాలా దేశాలకు అప్పులు ఇస్తోంది అంటే దానికి కారణం అంచేత పశ్చిమ రాజకీయ లాభాలను అది విడిచి పెట్టదల్చుకోనకపోవడమే. కాని దాని పరిస్థితిని గురించి అందరూ మదింపు చేస్తున్నారు. పశ్చిమ యూరపు దేశాలకు అమెరికా ఇచ్చే స్వల్పకాల రుణాలు 200-400 కోట్ల డాలర్లు మాత్రమే అయివుండగా పశ్చిమ యూరపియన్ దేశాలు ఇతరుల దగ్గర స్వల్పకాల రుణాలు 1400-1500 కోట్ల డాలర్లుగున్నాయి.

ఈ విధంగా బహుకోణాలు చాలు, ఆలోచిస్తే అమెరికన్ ఆర్థికవ్యవస్థ పెద్దగానే, తన వయసు ప్రతిష్టలను పలుకుబడిని చాలవరకు కోల్పోయింది. ఈ పరిస్థితినుంచి బైటపడటంకోసమే అమెరికా, బంగారం స్థానంలో మరొక కొత్త అంతర్జాతీయ కరెన్సీని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించుతోంది. నెస్తం యిలో నేలలో సమావేశం జరిపోయే అంతర్జాతీయ ప్రవర్తనిధి కమిటీ అంతర్జాతీయ ప్రవర్తన వ్యవస్థను సంస్కరించే విషయం లో చర్చిస్తుంది. అంతర్జాతీయ ఆర్థిక సర్దుబాటును జరపడంలో మార్పులని ఫ్రాన్సు చేసే ప్రతిపాదన సూచనను తోసిపుచ్చడానికి అమెరికా సయత్నిస్తుంది. ఈ విషయంలో ఉమ్మడి మార్కెట్ దేశాలు అప్రమత్తతతో వ్యవహరిస్తే అంతర్జాతీయ ప్రవర్తన వ్యవస్థలో అమెరికా ప్రతిపత్తులకు 40 శాతం ఓట్లు నేటి నుండి ఉండి ఆరు యూరపియన్ దేశాలకు 20శాతం ఓట్లుమాత్రమే ఉన్న పరిస్థితితో ఆ పని చేయడం అన్యాయము అసంగతము అని అభిప్రాయపడ్డాయి.

15వతేదీన నగరంలో ప్రత్యేక ఫిలిమ్ ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 7

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 1967 ఆగస్టు 15వ తేదీకి 20 సంవత్సరాలుపూర్తి అవుతాయి, ఈసంవత్సరాన్ని పురస్కరించుకొనిఆవేళ ఉదయం10-30 గంటలకు కేంద్ర ప్రభుత్వ రేడియో, సమాచారశాఖ తాలూకు ఫిల్మ్స్ విభాగంవారూ, పత్ర ప్రచార శాఖవారూ యింపాలా ఫిలిం సికింద్రాబాద్‌లోని ప్లాజాటాకీస్‌లో, ప్రత్యేక చలనచిత్ర ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. స్వాతంత్ర్యం లభించినప్పటినుంచి ఈ 20 సంవత్సరాల కాలంలోనూ. వివిధరంగాలలో భారతదేశం సాధించిన ప్రగతిని ప్రతిబింబించే ప్రత్యేక చిత్రాలనూ, సంబంధిత చిత్రాలనూ, అక్కడ ప్రదర్శిస్తారు. ఈచలనచిత్ర ప్రదర్శనోత్సవానికి హాజరయ్యేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అంగీకరించారు. అరోజున ఈచిత్రాలనుచూడగోరే పౌరులు 144 కాన్పిడెంటిలోగ్రాం, సికింద్రాబాద్‌లోని సివిల్ సప్లయ్ విభాగం బ్రాంచి మేనేజరును కాని, లకడికాపూల్ బస్‌స్టాండ్ పెట్రోల్ బంకు, 82 సైఫాబాద్, హైదరాబాద్‌లోని కేంద్ర ప్రభుత్వ చిత్రప్రచారశాఖ ప్రాంతీయాధికారినిగాని కలుసుకుని, తమకు కావలసిన మేరకు ప్రవేశ పత్రాలను ముందుగా పొందవచ్చు.

భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు

హైదరాబాద్, ఆగస్టు 7

1967-68 వ సంవత్సరానికిగాను భారతప్రభుత్వ స్కాలర్ షిప్పుల కొరకు కొత్తగా దరఖాస్తులు పెట్టుకునేనిమిత్తం గడువును 1967 ఆగస్టు 31వ తేదీనుండి సెప్టెంబరు 14వతేదీవరకు పొడిగించారు. ఈదరఖాస్తులను హైద్రాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరుకుదాఖలు చేయాలి.

బాలగంధర్వతో పరిచయ సంభాషణకు రేడియోలో ప్రసారం

హైదరాబాద్, ఆగస్టు 7

సుప్రసిద్ధ మరాఠీ రంగస్థల కళాకారుడు బాలగంధర్వతో పరిచయ సంభాషణను, ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఆగస్టు 8వ తేదీ మంగళవారం రాత్రి 8 గంటలకు ప్రసారం చేస్తుంది. మరాఠీ భాషలో ఈ పరిచయ సంభాషణను, లోగడ, ఆకాశవాణి పూనా కేంద్రంలో రికార్డు చేశారు. ఆగస్టు8న ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ 'బి', అంటే 283 మీటర్లపై విన వచ్చు.

వర్ధమాన దేశాలలో పుష్టికర ఆహారం ఉత్పత్తికి ప్రోత్సాహం

సమితి ఆర్థిక, సాంఘిక మండలి తీర్మానం

జెనీవా, ఆగస్టు 7

ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక మండలి తాలూకు ఆర్థిక ఉపసంఘం, ముఖ్యంగా వర్ధమాన దేశాలలో ఖాద్య ప్రోటీన్ల ఉత్పత్తిని పెంపొందించటానికి సంబంధించిన ఒక తీర్మానాన్ని మంగళవారంనాడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఇండియా, పాకిస్తాన్, కెనడా, స్విడన్, బ్రిటన్, అమెరికా కలసి ప్రతిపాదించిన ఈ తీర్మానంలో వర్ధమాన దేశాలలో వాడే ఆహారంలో ప్రోటీన్ల కొరత తీవ్ర సమస్యగా పరిణమించిందని పేర్కొన్నారు. దీని పరిష్కారానికి తీసుకొనదగు తక్షణ చర్యలను కూడా ఈ తీర్మానంలో సూచించారు.

"ప్రోటీన్ల కొరత తీర్చటానికి రోడ్డపడే నిమిత్తం" శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకోవలసిన ఆవశ్యకతను గురించి సమితి సలహా సంఘం సమర్పించిన నివేదికలోని సిఫారసులు గురించి సమితి సభ్యదేశాలకు, సంస్థలకు తెలుపవలసిందిగా ఈ తీర్మానంలో ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కి విజ్ఞప్తి చేశారు.

"ఖాద్య ప్రోటీన్ల ఉత్పత్తి, వినియోగానికి సంబంధించిన కార్యక్రమాలను సత్వరపరచటానికి ఇతోధిక సాంకేతిక ఆర్థిక సహాయంకోసం వర్ధమాన దేశాల నుంచి వచ్చే అభ్యర్థనలను సానుభూతితో పరిశీలించవలసిందిగా" సమితి సంస్థలకు ముఖ్యంగా సమితి అభివృద్ధి కార్యక్రమాన్ని ఈ తీర్మానంలో కోరటం జరిగింది.

సమితి ఆర్థిక, సాంఘిక కౌన్సిలు తాలూకు ఆర్థిక ఉపసంఘం సర్వసభ్య సమావేశం ఈ తీర్మానాన్ని ధ్రువపరచవలసి ఉన్నది. సలహా సంఘం చేసిన 14 సిఫారసులలో ఈ క్రింది వాటికి ప్రాధాన్యమివ్వాలని ఈ తీర్మానం సూచించింది.

వర్ధమాన దేశాలలో నే-స్థానిక అవాలతో ప్రోటీన్ల ఉత్పత్తి వినియోగం.

మూడోదేశంజల ఉత్పత్తిని పెంచడం, మత్స్య ప్రోటీన్ల మిశ్రమ వినియోగం.

ఆహార పదార్థాలు వృథా కాకుండా చేయటం.

వర్ధమాన దేశాలలో జాతీయ పరిశోధన, అభివృద్ధి శిక్షణ సంస్థలు నెలకొల్పటం.

ప్రపంచఆహారవ్యవసాయసంస్థ,సమితి బాలల నిధి తమ ప్రోటీను ఆహార విషయాల సలహా సంఘాల కృషిని విస్తృత పరచే విషయమై పరిశీలనలు జరపాలని కూడా ఈ తీర్మానం సిఫారసు చేసింది.

ప్రోటీను ఆహారం కొరత తీర్చే విషయంలో ఆహారాలను పునర్వ్యవస్థీకరించటానికి ప్రస్తుత సమితి కార్యక్రమాలను సమీక్షించి, వచ్చే వేళలో జరిగే ఈ ఉపసంఘ సమావేశానికి ఈ సంగతి తెలుపవలసిందిగా ఉథాంట్‌ని ఈ తీర్మానంలో అభ్యర్థించారు.

ప్రపంచ ఆహార కార్యక్రమానికి 1969-70 లో 20 కోట్ల డాలర్లు మంజూరు చేయవలసిందిగా సమితి సర్వప్రతినిధి సభకు సిఫారసుచేస్తూ ఈ కమిటీ ఒక తీర్మానం చేసింది.

ఉద్యోగ పరిస్థితులపై ప్రభుత్వ వ్యయకర్తన విధాన ప్రభావం

హైదరాబాదు, ఆగస్టు 7

గత జూన్ నెలలో రాష్ట్రంలో ఉద్యోగాలకై నివేదించబడిన ఖాళీలలో తగు మాత్రం పెరుగుదల ఏర్పడగా నియామకాలలో కొద్దిగా మాంద్యం ఏర్పడింది. ఈ నెల ఉద్యోగ పరిస్థితిని గత సంవత్సరం ఇదే నెలలోని పరిస్థితితో పోల్చిచూచినట్లయితే ఇప్పటి పరిస్థితిలో చెప్పుకోదగిన తగ్గుదల ఏర్పడినట్లు కనిపిస్తుంది. రాష్ట్రప్రభుత్వం ఖర్చులో 10 శాతం కోతను అమలు పరచడం, కొత్త నియామకాలను నిషేధించడం. ప్రభుత్వ సిబ్బందిని తగ్గించడం ఇవి ఈ పరిస్థితికి ముఖ్య కారణాలు.

హైదరాబాదు ప్రాంతంలో నియామకాల విషయంలో మార్పేమీలేదు అయితే ఖాళీల నివేదనలో మాత్రం తగ్గుదల ఏర్పడింది.

పాఠశాలలను పునఃప్రారంభించిన తరుణం కాబట్టి కర్నూల్ ప్రాంతంలో ఉపాధ్యాయ ఉద్యోగాల కొరకు నివేదించబడిన ఖాళీల సంఖ్యలో పెరుగుదల ఏర్పడింది. అయితే నియామకాలు తగ్గుదలలో ఉన్నాయి.

నిజామాబాదు ప్రాంతంలో ఖాళీల నివేదనలో కొద్దిగా పెరుగుదలవున్నా నియామకాలలో తగ్గుదలవచ్చింది. విజయవాడ ప్రాంతంలో ఖాళీల నివేదనలో, నియామకాలలోకూడా తగుదల ఏర్పడింది

వరంగల్ ప్రాంతంలో నియామకాల పరిస్థితిలో మార్పురాలేదు. కాని ఖాళీల నివేదనలో తగుమాత్రం పెరుగుదల ఏర్పడింది.

వికలాంగులకు ఉపాధి

ఈ నెలలో 77 మంది వికలాంగులు తమ పేర్లను నమోదుచేయించారు. అందులో 8 మందికి ఉపాధి కల్పించబడింది. ఒక ఖాళీ వికలాంగుల నిమిత్తం రిజర్వుకంగా ప్రకటించబడింది. మరో నాలుగు ఉద్యోగాలను ఎంప్లాయిమెంటు అధికారి కల్పించారు. 447 మందికి ఉద్యోగాలు కల్పించారు. 444 మంది పేర్లు ఉద్యోగాల నిమిత్తం రిజిస్టరులో నమోదు చేయబడి ఉన్నాయి. ఎంప్లాయిమెంటు అధికారి. పబ్లిక్ సెక్టారు రంగంలోని యజమానులతో నిరంతరం సంప్రదిస్తున్నారు.

గత నెలలో మొత్తం 17548మందికి ఉపాధికల్పించబడగా యీనెల 18,131 మందికి పని చూపించారు.

గతనెలలో మొత్తం 2432 ఖాళీలు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజికి పేర్కొనబడగా యీనెలలో 2552 ఖాళీలను ఎక్స్ఛేంజికి పంపారు.

గతనెలలో 10,401 మంది ఉద్యోగాల నిమిత్తం ఎంపిడగా యీనెలలో 8721 మందిని ఎంపారు.

గత నెలలో మొత్తం రాష్ట్రంలోని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలలో 1947 మందికిఉపాధికల్పించబడగాయీనెలలో మొత్తం 1477 మందికి ఉపాధి కల్పించారు.

గత నెల ఆఖరుకు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలలో మొత్తం 1,35,955మంది పేర్లు రిజిస్టర్లలోఉపాధి నిమిత్తం మిగిలి ఉండగా జూన్ ఆఖరుకు మొత్తం 1,36 867 మంది మిగిలారు.

అంచనాల సంఘం సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 7

అంచనాల సంఘం ప్రారంభ సమావేశం హైద్రాబాదు శాసనసభాభవనాలలోని కమిటీ గదిలో ఆగస్టు 16వ తేదీన సాయంత్రం 3-00 గంటలకు జరుగుతుంది. అవసరమైతే మర్నాడుకూడా ఈసంఘం సమావేశం జరుగుతుంది.

ఉస్మానియా బి. ఎ. పరీక్షా ఫలితాలు

HYDERABAD, Aug 7

The following is the Provisional List of successful candidates who appeared for B.A. I-Year examination (New Regulations) conducted by Osmania University in May 1967.

Following have passed.

5003 10 13 14 19 22 25 32 33 38 39 40 41 42 43 45 46 47 48 49 50 51 53 54 55 56 57 58 61 62 63 71 72 74 79 80 83 88 89 91 92 93 97.

5104 19 24 27 35 36 39 42 43 55 58 60 61 63 64 65 70 71 72 73 75 77 78 79 80 82 84 87 88 89 91 94.

5206 09 13 27 35 45 46 48 49 50 59 60 64 65 67 68 69 70 73 75 82 89 90 93 97 98 99.

5315 17 18 20 22 35 38 39 40 41 42 43 44 46 47 50 53 58 62 69 72 89 90 91 94 95 98.

5403 05 10 11 14 21 23 26 28 30 38 41 42 43 49 51 65 68 73 80 83 95 96 99.

5500 01 02 03 04 05 06 07 08 09 12 15 16 17 20 21 25 26 31 32 33 34 35 36 37 40 41 42 43 44 46 47 48 49 50 51 52 53 55 56 57 58 67.

5600 03 06 08 09 10 11 12 14 15 17 18 20 25 26 28 32 40 41 43 44 45 47 48 49 54 55 56 60 61 62 63 65 66 67 69 70 71 79 80 84 87 88 89 97 98 99.

5700 01 03 04 06 07 08 09 42 47 51 74 80 89 90.

5800 01 04 07 10 11 16 17 22 26 32 33 37 40 42 43 44 45 47 50 51 52 69 88.

5901 06 26 33 36 37 43 44 46 53 57 58 65 73 74 76 77 78 79 82 83 84 86 87 89 90 91 92 93 96 98 99.

6001 02 04 05 06 07 08 09 10 11 14 16 22 30 31 36 37 43 52 53 56 63 64 68 74 80 82 83 85 88 89 90 97 98.

6102 06 07 09 11 14 17 49 55 59 88 94 96.

6222 26 34 52 53 54 60 62 63 64 65 68 70 72 73 76 78 79 80 81 82 86 87 90 91 95 96 97.

6304 05 09 10 11 16 17 18 19 21 22 23 24 27 31 53 60 64 84 90 93 98.

6406 07 08 09 19 22 21 31 33 34 35 37 54 74 75 78 84 88 97 99.

6500 04 05 06 07 12 22 25 37 45 51 56 65 73 74 83 84 88.

6600 11 15 16 19 20 37 40 42 43 44 47 51 55 56 57 59 61 64 67 71 72 73 74 75 78.

6700 29 37 47 49 50 53 54 55 61 62 63 64 72 76 79.

6782 84 89.

6802 03 04 05 07 08 18 20 24 27 40 50 51 52 53 57 69 70 79 94 96.

6906 09 16 17 22 25 26 32 33 36 38 40 41 46 48 53 61 64 78 91 93.

8002 08 10 20 44 45 51 59 62 65 66 78 79 85 89 92 96 97.

8100 02 12 15 17 18 20 25 91 95 98 99.

8209 59 62 65 67 68 80 82 93 94.

8336 45 54 85 87 88.

8407 08 10 13 17 20 22 54 55 70 76 79 80 86 92.

8510 18 19 21 25 37 43 48 50 55 57 58 70 75 82 83 84 85 88 90 91 93 94

వాణిజ్యభూమి

బొంబాయిస్టాక్ మార్కెట్‌లో స్టీల్స్, టెక్‌స్టయిల్స్ పేర్ల ధరలు పెరుగుదల

బొంబాయి, ఆగస్టు 7

ఇండియన్ ఐరన్స్, స్టాండర్డ్డుమిల్స్ వాటాలధరలు క్రిందటిరోజున దృఢంగా ముగియడంతో నేడు బొంబాయి స్టాక్ మార్కెట్‌లో కొత్త భాగాల జేరాలు దృఢంగా ప్రారంభమైనాయి. ముగింపు ధరలు క్రిందటి ముగింపు ధరలకంటె హెచ్చు స్థాయిలో ముగిసాయి.

స్టీల్స్‌లో జాకా ఆర్డినరీ వాటాల ధర 1-00 పెరిగి 108-00 వద్ద ముగిసింది. ఇండియన్ ఐరన్స్ వాటాల ధర 14-64 కి పెరిగింది.

టెక్‌స్టయిల్స్‌లో స్టాండర్డు మిల్స్ వాటాలధర ఒక్కసారిగా 17-50 పెరిగి 471-50 వద్ద, సెంచరీమిల్స్ 5-00 పెరిగి 552-50, కోహినూర్ 8-00 పెరిగి 177-00 వద్ద, స్వదేశీ 8-00 పెరిగి 168-00 వద్ద ముగియగా బొంబాయి డైయింగ్స్ 45-00 వద్ద మార్పులేకుండా ముగిసింది.

మిశ్రమజాబితాలో జాకా ఇంజనీరింగ్ 5-00 పెరిగి 213-25 వద్ద, సేషసాయీ రేయాన్స్ 4-50. పెరిగి 162-50 వద్ద, వోల్టాస్ 20-00 పెరిగి 308-00 వద్ద, ఇండియన్ డైస్టఫ్ 1-00 పెరిగి 222-50 వద్ద ఆసోసియేటెడ్ సిమెంట్స్ 2-00 పెరిగి 180-00 వద్ద ముగిసాయి. గ్వాలియర్ రేయాన్స్ 16-70కి తగ్గగా ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 306-00 వద్ద మార్పులేకుండా ముగిసింది. జాకా కెమికల్ 20-00కి, ఇండియన్‌స్టీమ్ 15-04కి, హిందుస్తాన్ మోటార్స్ 14-20కి, ప్రీమియర్ ఆటో 68-20కి పెరిగాయి.

హైదరాబాదు స్టాక్ మార్కెట్

హైదరాబాదు, ఆగస్టు 7

హైదరాబాదు స్టాక్ మార్కెట్‌లో నిందటి వారపు మందకొడి ధోరణి ఈ వారం ప్రారంభంరోజు నేడుకూడాకొనసాగి జేరాలు ఏమీ జరగక అన్ని కంపెనీల వాటాల ధరలు క్రిందటి ముగింపు ధరల స్థాయిలోనే ఉన్నాయి.

ముగింపు ధరలు
(ఆగస్టు 7)

హైదరాబాదు, ఆగస్టు 7

బ్యాంకుల వాటాల జాబితా:

టెక్‌స్టయిల్స్: అజామ్ జాహి 1-00; డి. సి. ఎం 60-00; కమ్‌ఎస్. కె. 1-00; సరిసిల్క్ 7-12; స్టార్ పాహా 25-00; సూర్యలక్ష్మి 10-00; ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 10-00; పెన్‌గన్ టెక్‌స్ యిల్స్ 90-00; తెలంగాణా స్పిన్నింగ్ 10-00; జయా స్పిన్నింగ్ 10-00; ఆంధ్రా కాటన్ 100-00; మదనపల్లి స్పిన్నింగ్ 5-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మా స్యూటికల్స్ 10-50; కెమికల్ ఫెర్టిలైజర్స్ 6-87; బయోకెమికల్ అండ్ పెస్టిసైడ్స్ 8-10; కోరమాండల్ ఫర్టిలైజర్స్ 9-12; హిందుస్తాన్ లీమర్క్ 100-00.

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 11-25, ఆంధ్రప్రదేశ్ పేపర్ 100-00.

సుగర్స్:- నిజామ్ 89-66.

ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్స్ 11-25కి; మోపెడ్స్ ఇండియా 10-00, ఆంధ్రాకాండ్రి 10-00.

మిశ్రమజాబితా:- సింగరేణికాలరీస్ 8-40, వజీర్ సుల్తాన్ 23-50; తుంగభద్రా ఇండస్ట్రీస్ 13-05; హైదరాబాదు కోలర్ ఫ్లోర్ 5-75, ఆస్బెస్టాస్ సిమెంట్స్ 80-00, ఇండియన్ ఇటో నేటర్స్ 108-88, ఆటోఫిన్ లిమిటెడ్ 45-00; ఉషా ఫ్రిజిడేర్ 10-00; ఉషాఫ్లోర్ 10-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు :-

ఆంధ్ర ప్రదేశ్ రుణం 4 3/4 శాతం (1976) 88-00, 4 1/2 శాతం (1974) 88-00, 4 1/4 శాతం (1970) 90-00 (1971) 88-00, 4 శాతం (1967) 95-00, (1968) 94-00. (9169) 92-00, (1971) 86-00, 5 1/2 శాతం (1977) 98-00. (1978) 98-00. హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 98-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/2 శాతం (1970) 82-00 4 1/4 శాతం (1979) 94-00. 4 శాతం (1976) 88-00. 5 3/4 శాతం (1977) 89-00. (1978) డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 6 శాతం (1974) 900-00.

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00, 6 శాతం 220-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:- కోరమండల్ 6 శాతం 125-00, సూర్యలక్ష్మి స్పిన్నింగ్ 9.5 శాతం 90-00, సుందరలక్ష్మి కాటన్ 8.5 శాతం 70-00, తెలంగాణా స్పిన్నింగ్ 9.3 శాతం 100-00 ఎవరగన్ టెక్‌స్టయిల్స్ 9.5 శాతం 100-00. ఆంధ్రా కాటన్ 9.5 శాతం 100-00 మదనపల్లి స్పిన్నింగ్ 9.5 శాతం 50-00, నిజామ్ సుగర్ 5 శాతం 15-25, నిజామ్‌సుగర్ 4 శాతం 18-25. సిర్పూర్ పేపర్ 6 శాతం 80-00, ఆంధ్రప్రదేశ్ పేపర్ 9.5 శాతం 10-00. వజీర్ సుల్తాన్ 7 శాతం 76-00, పవర్ సిమెంట్స్ 9.3 శాతం 92-55. ఆంధ్రా ఫౌండ్రీ 9.5 శాతం 100-00. ఉషాఫ్లోర్ 10 శాతం 10-00.

యూనిట్ ధర

బొంబాయి, ఆగస్టు 7

రేపటిరోజున యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపు ధర 10-05 తిరిగి కొనుగోలు ధర 10-00.

మద్రాసు స్టాక్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 7

మద్రాసు స్టాక్ మార్కెట్‌లో ఈ వారం వ్యాపారం నేడు అణగిమణగి ప్రారంభమై జేరాలు క్లియరింగ్ సెక్యూరిటీల జాబితాలోని మూడు కంపెనీల వాటాలలో మాత్రమే జరిగాయి.

ప్లాంటింగ్స్‌లో పాక్టర్ లానీవ్యాలీ వాటాల ధర 3 పైసలు పెరిగింది.

రేయాన్స్‌లో సౌత్ ఇండియా కోజ్ వాటాలధర 50 పైసలు తగ్గింది.

మిశ్రమ జాబితాలో ఇండియా సిమెంట్స్ వాటాల ధర 3 పైసలు మాత్రం పెరిగింది.

ముగింపు ధరలు ఆగస్టు 7

బాయిదాజాబితా: దక్కన్ సుగర్స్ 5-70, బ్రూమ్ కెమ్ 2-07, కొచ్చిన్ మలబార్స్ 6-25. కన్సాలిటెడ్ కాఫీ 28-70, పాక్టరీల్యానీవ్యాలీ 8-03; పెరియకరమలై 8-75 లక్ష్మి 68-00. మదురై 16-85. సౌత్ ఇండియా విస్కోస్ 111-50, తిరువాన్కూర్ రేయాన్స్ 13-20, అలూమినియమ్ ఇండస్ట్రీస్ 18-20 అశోక్ లీల్యాండ్స్ 5-35, బాల్మియానీమెంట్స్ 11-20, ఇండియా సిమెంట్స్ 5-45 మెట్టూర్ కెమికల్స్ 7-70.

నగదుజాబితా:-

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 92-50 4 1/2 శాతం (1983) 92-25, మద్రాసు ప్రభుత్వరుణాలు 4 1/2 శాతం (1970) 95-00, 4 1/4 శాతం (1972) 91-42, 4 1/2 శాతం (1974) 89-87.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంక్ 146-50. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 128-00, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 19-75.

సుగర్స్:- ఆంధ్రా 11-14. కాసిల్ 60-00. ఇ.ఐ.డి. 16-85 కె.సి.పి. 11-90, మైసూరు 8-50.

రబ్బర్స్:- కైలాస్ 5-50 మలంకరా 23-87. రాజగిరి 14-55, వైకుంఠం 22-00.

టీ:- దేవసోలా 25-30 హైలెబూరియా 9-50 హైలాండ్ 12-40, నాన్‌సుఖ్ 18-15, పార్క్ సైడ్ 33-25 పీర్ మేడ్ 21-34 యునైటెడ్ నీలగిరి 18-75.

కాఫీ: కాఫీ బ్యాండ్ 18-00, రాజేంద్ర 18-50

రెడ్‌గార్డ్స్ ప్రచారం ప్రతిఘటనకు పొరుగు దేశాలతో సమైక్యకృషి

విదేశాంగ మంత్రి చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (యు. ఎన్ ఐ)

చైనా రెడ్‌గార్డు ప్రచారాన్ని ప్రతిఘటించడానికి ఇండొనేషియా, బర్మా నేపాల్ ప్రభుత్వాలతో కలిసి సమైక్య ప్రచారోద్యమం సాగించాలన్న ప్రతిపాదనకు విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు సుముఖత వ్యక్తపరచారు.

ఈ ప్రతిపాదన గురించి సమాచార ప్రసారశాఖ మంత్రితో సంప్రతించగలనని శ్రీ చాగ్లా చెప్పారు.

ఆసియాలో పాకిస్తాన్ కంబోడియా యూరోపులో ఒక అల్బేనియా తప్ప ప్రపంచంలో చైనాకు మిత్ర రాజ్యాలు లేవని ఆయన అన్నారు.

చైనా ప్రచార ప్రభావం సరిహద్దు ప్రాంతాల ప్రజలలోనూ నైతికదళాల లోనూ గోచరిస్తున్నదా అని శ్రీరామ్ కిషన్ ప్రశ్నించగా మన సరిహద్దు ప్రాంతాల ప్రజలలోను. నైతికులలోను చైనా ప్రచార ప్రభావం పడటంలేదని ఆ ప్రచారానికి ప్రభుత్వం ఎదురు ప్రచారం సాగిస్తున్నదని శ్రీ చాగ్లా సమాధానం చెప్పారు.

నేపాలో సాంస్కృతిక విప్లవ ప్రచారం

చైనా రెడ్ గార్డులు నేపాలో సాంస్కృతిక ప్రచారం సాగించడానికి కామెంగ్ జిల్లాలో శిబిరాలు నెలకొల్పారన్న వార్తను కేంద్రమంత్రి నిరాకరించారు.

చైనీయులు ఏ భాషలో ప్రచారం సాగిస్తున్నారని శ్రీ జై. డి. శర్మ ప్రశ్నించగా సంస్కృత పద భూయిష్టమైన హిందీలో అని సమాధానం చెప్పారు. ప్రచారం సరిహద్దుల కవతలి ప్రాంతంనుండి ముఖ్యంగా రేడియో ద్వారా సాగుతున్నదని ఆయన తెలిపారు.

ఆ ప్రచారానికి ఎదురు ప్రచారం సాగించడానికి ప్రభుత్వం అన్ని సాధనాలనూ ఉపయోగిస్తున్నదని కేంద్రమంత్రి ప్రకటించారు.

శ్రీ కె. ఆర్ తోమి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ చాగ్లా విదేశ మిషనరీల పాత్రను గురించి ప్రస్తావించారు. ఆ ప్రాంతాల విద్యార్థులకూ ఇతర ప్రాంతాల విద్యార్థులకూ మధ్య సన్నిహిత సంబంధాలనుఇతోధికంగా ఏర్పాటుచేయడం అవసరమని కేంద్ర మంత్రి అన్నారు.

శ్రీ హెచ్. నికచ్ వాయి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అభ్యుదయకర సాహిత్యం వగైరా పస్తువులు ఎవరి దగ్గర ఉన్నా ప్రభుత్వం జప్తుచేసుకొనగలదని మంత్రి ప్రకటించారు.

చైనీయుల లోచనలను గృహచ్ఛిద్రాల నుండి తప్పించడానికి చైనా ప్రభుత్వం ఏ దేశంమీదైనా దాడి జరుగవచ్చునని, అట్టి పరిస్థితివస్తే ఎదుర్కొనడానికి అవసర చర్యలు గైకొంటున్నామని ఆయన శ్రీ కె.పి. సింగ్ దేవ్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ చెప్పారు.

భారత భూభాగం మీద చైనీయులు శిబిరాలు నెలకొల్పలేదన్నారంటే భారతదేశం అధీనంలో గల భూభాగం మీద అని తన భావమని శ్రీ చాగ్లా శ్రీ ఎస్. మిశ్రా ప్రశ్నకు సమాధానంగా వివరించారు.

"భారతీయ రెడ్‌గార్డు ఉద్యమాన్ని ఎదుర్కొనడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారని శ్రీ వి. కె. పాత ప్రశ్నించగా అలాంటి ఉద్యమ మెక్కడ ఇక్కడ సాగుతున్నట్టు తెలియదని, నిర్ఘాంతపోతుందేమని శ్రీ చాగ్లా అన్నారు.

నేపాల్, బర్మాలతో ఇండియా ఉమ్మడి రక్షణ సంధిచేసుకోవాలన్న ప్రతిపాదన చైనాను కదలించివేసిందని, సరిహద్దు గార్డుల సంఖ్యను విపరీతంగా పెంచించడం నేపాల్ సరిహద్దులలో భారీ ఎత్తున భారత వ్యతిరేక ప్రచారం సాగించడం దురాక్రమణ యత్నానికి నాంది మాత్రమేనని శ్రీ హేమ్‌బరువా అన్నారు.

ఇటీవల తాను కామెంగ్ వెళ్ళినప్పుడు నైతికదళాల బ్యారెక్స్ మీద "మీరెప్పుడుకోరితే అప్పుడుమళ్ళీవస్తాం" అని వ్రాసిఉన్నట్లు చూశానని ఆయన అన్నారు.

ఒక సాంస్కృతిక ప్రదర్శన జరుగుతున్నప్పుడు చైనీయులు కన్పించారని, మళ్ళీ వారికోసం అన్వేషించగా ఐపు లేకుండా పోయారనీ తెలిస్తిదనికూడా ఆయన తెలియజేశారు.

చైనీయుల లోచనా విధానానికి ఒక క్రమబద్ధత అనేదేలేదనీ, ఏమిచేయదలుస్తున్నారో చెప్పడంకష్టమనీ మంత్రి శ్రీ చాగ్లా అన్నారు.

నక్సాల్ బారీ తీవ్రవాదులు కొందరు టిబెట్‌కు పలాయితులైన సంఘటనను గురించి శ్రీ బాలరాజ్ మధోక్ ప్రస్తావించారు. భారతీయ రెడ్‌గార్డులను అణచివేయడానికి నేపాల్, సిక్కిమ్, భూటాన్ సహకారంతో చర్యలు గైకొనే విషయం ఆలోచిస్తున్నారా అని శ్రీ మధోక్ ప్రశ్నించారు.

అక్షరతలను నిషేధించాలన్న సూచన త్రోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (పిటిఐ)

ఆంధ్రప్రదేశ్ కేరళ రాష్ట్రాలలో వివాహాల సమయంలో వధూవరులపై అక్షతలు చల్లుతారని. ఆ విధంగా బహుశా ధాన్యాలు వృథా అవుతున్నందున వాటిని నిషేధించాలని రాజ్యసభలో ఒక సభ్యుడు చేసిన సూచనను ప్రభుత్వం త్రోసిపుచ్చింది.

శ్రీ ఎం. సుబ్బరామయ్య ఈ అక్షతల గురించిన ప్రశ్న వేశారు. ఈ విషయాన్ని గురించి ఆ రాష్ట్రాలను ప్రశ్నించగా కేరళలో క్రైస్తవులు మినహా హిందువులు అక్షతలే చల్లుతారని, అక్షతలు చల్లడం వాడుతున్నారనీ, ఆంధ్రప్రదేశ్ నుండి సమాధానం రాలేదని ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. జింజె తెలిపారు.

సమాజాభివృద్ధి యంత్రాంగం పునర్నిర్మాణ యోచన

రాష్ట్రాలకు కేంద్రం లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 6 (పి. టి. ఐ)

వ్యవసాయం, కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యం ఉండే రీతిలో సమాజాభివృద్ధి యంత్రాంగాన్ని పునర్నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నది.

కేంద్రం రూపొందించిన విధానాన్ని అభిప్రాయార్థం రాష్ట్రాలకు పంపించారు.

ఆర్థిక వనరుల లోపం ఉన్నప్పటికీ సమాజాభివృద్ధి కార్యక్రమ ప్రాథమిక లక్ష్యాలను విస్మరించడానికి వీల్లేదని లోక్‌సభ అంచనాల సంఘం అభిప్రాయపడింది.

సమగ్రమైన గ్రామీణాభ్యున్నతికి సమాజాభివృద్ధి పథకాలు పంచాయతీ రాజ్ ప్రధాన సాధనాలని పంచాయతీ రాజ్ శాఖల మంత్రులు గత సంవత్సర సమావేశం లోపునరుద్ఘాటించారు.

నూతన విధానాన్ని అమలు పరచడానికి చర్యలు గైకొనవలసిందిగా కేంద్ర మంత్రి శ్రీ గురుపాదస్వామి రాష్ట్ర మంత్రులకు వ్రాశారు.

ఇజ్రాయిల్, జోర్డాన్ సేనలమధ్య కాల్పులు

టెల్ అవీవ్, ఆగస్టు 7 (ఎ.పి)

జోర్డాన్, ఇజ్రాయిల్ దళాలు నేడు జోర్డాన్ నదివద్ద పరస్పరం కాల్పులు జరుపుతున్నట్లు ఇజ్రాయిల్ సైనికశాఖ ప్రతినిధి తెలిపారు.

అలెన్ బ్రిడ్జికి ఉత్తరంగా సుమారు 8 లేదా మీటర్ల దూరాన కాల్పులు జరిగాయి.

నగరంలో నేడు

విదేశాలలో విస్తృతంగా పర్యటించిన ప్రముఖ ప్రవచకర్త, ఉపన్యాసకులు భిక్షు చమన్‌లాల్ సాయంత్రం 6-30 గం. లకు విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం హాలులో "నాగరికతకు పుట్టిల్లు భారతదేశం" అనే విషయంపై ఉపన్యసిస్తారు.

దేశరక్షణ కృషిలో ఎలక్ట్రానిక్ సామగ్రి ప్రాధాన్యం

డాక్టర్ ఎస్. భగవంతం వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 7

ఎలక్ట్రానిక్ పరికరాల లవసరాలకు వాటి ఉత్పత్తికై మనకు గల పోటీ చానిమ్మ ప్రస్తుతం ఉన్న పరిస్థితిని రానున్న సంవత్సరాలలో తొలగించని పక్షంలో, కమ్యూనికేషన్లు, సాయుధబలాలకు కావలసిన సామాగ్రుల విషయంలో కనీసం ఒక బిలియన్ డాలర్ల వెనుకబడిఉండే స్థితి ఏర్పడ గలదని రక్షణశాఖ శాస్త్రవిజ్ఞాన వ్యవహారాల సలహాదారు డాక్టర్ ఎస్. భగవంతం నేడిక్కడ హెచ్చరిక చేశారు.

1975తో సమాప్తమయ్యే దశాబ్ది కాలానికి ఎలక్ట్రానిక్ పరికరాల విషయంలో దేశానికి 1700 కోట్ల రూపాయల సామాగ్రి అవసరం కాగలదని భాభీ కమిటీ అంచనా వేసినదనీ. 1965 సంవత్సరారంభంలో మన ఉత్పాదనాసామర్థ్యం 20 కోట్ల రూపాయల మేరకు మాత్రమే ఉన్నదనీ, ఆయన అన్నారు. పైనపేర్కొన్న 1700కోట్ల రూపాయల సామాగ్రులలో 900కోట్ల మేరకు మన సాయుధ బలాలకే అవసరం కాగలదని ఆయన వివరించారు.

చంద్రాయన్‌గుట్ట వద్దఉన్నరక్షణశాఖ ఎలక్ట్రానిక్స్ పరిశోధనా సంస్థలో దేశరక్షణకు ఎలక్ట్రానిక్స్ ప్రాధాన్యంపై ఏర్పాటైన గోష్ఠిని ప్రారంభిస్తూ, ఇటీవలి సంవత్సరాలలో ఎలక్ట్రానిక్స్ రంగంలోపరిశోధనలో నేకాకవస్తువిశిష్టతలో కూడా ఎంతో అభివృద్ధి చెందినదని ఆయన అన్నారు. ఐదేళ్ళక్రితం సైనిక దళాలు "స్కానింగ్ రాడార్" అనే పరికరంపై ఆధారపడి ఉండేవనీ, ఎలక్ట్రానిక్స్ శాస్త్రంవల్ల అంతకన్నా ఎంతో సునిశితమైన విశిష్టమైన సాధనం సమకూరినదని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయాలలోనూ పరిశోధనా సంస్థలలోనూ అవసరమైన ఎలక్ట్రానిక్ సిబ్బందికి శిక్షణ నివ్వడానికి చర్యలు గైకొనాలనికూడా శాస్త్రవేత్తలు కోరారు. ఎంత తక్కువగా అంచనా వేసినా ఇప్పుడు దేశంలో సుమారు 700 మంది ఎలక్ట్రానిక్ నిపుణులు ఉన్నారు. అయితే, అమెరికాలో రాడార్ పరిశోధనలో నిమగ్నమైన ఒకే ఒక కేంద్రంలో ఇంత మంది నిపుణులు ఉన్నారు. "ఈ సమస్య ఎంత తీవ్రమైనదో ఈ ఉదాహరణ వివరిస్తుంది" అని ఆయన చెప్పారు.

విశ్వవిద్యాలయాలలోను, పరిశోధనా సంస్థలలోనూ పనిచేస్తున్న "ఎలక్ట్రానిక్ నిపుణులు సైనిక శాస్త్రవేత్తలతో ఒకే వేదికపై చర్చలు జరపడానికి మొట్టమొదటి సారిగా ఈ గోష్ఠి అవకాశం కల్పించినందుకు డాక్టర్ భగవంతం హర్షం ప్రకటించారు. మూడు రోజులపాటు జరిగే ఈ గోష్ఠి జయప్రదం కావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ గోష్ఠికి అధ్యక్షత వహించిన దేశరక్షణ ఎలక్ట్రానిక్స్ పరిశోధనా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కె.ఆర్. రామనాథన్ మన శాస్త్రవేత్తలు ప్రపంచంలోని ఇతర దేశాలతో జరుగుతున్న వైజ్ఞానిక అభివృద్ధి కృషితోపాటు సరిసమానంగా కృషి చేయవలసిన అవసరం గురించి నొక్కి చెప్పారు.

ఈ గోష్ఠి ప్రారంభ సమావేశంలో బ్రిగేడియర్ కె. కె. మెహతా, డాక్టర్ ఎస్.బి. భట్టకూడా ప్రసంగించారు.

ప్రయోగశాల డైరెక్టర్ శ్రీ ఎమ్. వి. నారాయణరావు స్వాగతం చెప్పారు. డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్.పి. మెనాయ్ వందన సమర్పణ చేశారు.

తాంత్రిక శాస్త్రంపై ఉద్గ్రంథ ప్రచురణ

అలహాబాద్, ఆగస్టు 7 (యు. ఎస్. ఐ)

ప్రాచీన తాంత్రిక శాస్త్రానికి సంబంధించిన ఒక మహాగ్రంథాన్ని 10 సంపుటాలుగా ప్రకటించడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని ఆమోదించింది.

గంగానాథ పరిశోధనా సంస్థ ఈ సంస్కృత గ్రంథాన్ని ప్రచురిస్తుంది. గ్రంథ ప్రచురణకు లక్షా 25 వేలు వ్యయం కాగలదని అంచనా.

ప్రథమ సంపుటి మహామహోపాధ్యాయ పండిత గోపీనాథ కవిరాజ్, మహామహోపాధ్యాయ డాక్టర్ ఉమేష్ మిశ్రా సంపాదకత్వములో ఈ సంవత్సరమే వెలువడగలదు.

నగరంలో పాల సరఫరా

హైదరాబాద్, ఆగస్టు 7

పాల ఉత్పత్తి పరిస్థితి మెరుగుపడని కారణంగా పాలసరఫరాలో కొరత వుంటున్నందున ఆగస్టు 8,9వ తేదీలలో సాయంత్రం పూట పాల సరఫరా జరగదని సెంట్రల్ డెయిరీ ప్లాంట్ మేనేజరు ఒక ప్రకటనలో జంటనగరాలలోని పాల వినియోగదార్లకు తెలియజేస్తున్నారు. వినియోగదార్లకు కలిగిన ఈ అసౌకర్యానికి ఆయన విచారం ప్రకటిస్తున్నారు.

సైనిక రాజ్యంగా మారుతున్న ఇజ్రాయిల్

మాస్కో, ఆగస్టు 7

మధ్యప్రాచ్యంలో ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదానికి ఒక రాజకీయ, ఆర్థిక, సైనిక పంతంగాను, నాటో కూటమికి ఒక సైనిక స్థావరంగాను ఉపయోగ పడుతోంది. అందుకోసమే ఇజ్రాయిల్ ఏర్పడినది మొదలు పశ్చిమ రాజ్యాలుదానికి సాధ్యమైనంత ఎక్కువ ఆర్థిక, రాజకీయ, సైనిక సహాయం చేస్తున్నాయి. గత రెండు దశాబ్దాలుగా అమెరికా నుంచి పశ్చిమ జర్మనీనుంచి, బ్రిటను నుంచి ఇతర సామ్రాజ్యవాద దేశాలనుంచి పెట్టుబడులు విరాళాలు అప్పులు మొదలైన అనేక రూపాలలో ధనం ధారావాహికంగా ఇజ్రాయిల్‌కు వచ్చిపడుతోంది.

ఇజ్రాయిల్ తన భవిష్యత్తు సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధక శక్తులతో అందులో ప్రత్యేకించి అమెరికా, పశ్చిమ జర్మనీలతో గట్టిగా ముడిపెట్టుకుని ఉంది.

స్థానిక బడా బూర్జువా వర్గం, విదేశీ బడా బూర్జువావర్గంఅనుసరించే విధానం ఫలితంగా, 28 లక్షల జనాభాగల ఇజ్రాయిల్ పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన అభివృద్ధినిరోధక సైనికరాజ్యంగా తయారైంది. 1948-58 మధ్యకాలంలో ఇజ్రాయిల్ తన బడ్జెట్‌లో ఏటా 37 శాతం చొప్పున ఆయుధాలకోసం ఖర్చు చేసింది. నేడు బహిరంగంగా సైనికేతర రహస్యంగాసైనికేతర ఇజ్రాయిల్ సైనిక ఖర్చులు దాని బడ్జెట్‌లో 40 శాతానికి మించి ఉన్నాయి. దేశంలోని బ్యాంకులలోను, పరిశ్రమలలోను ఇన్సూరెన్సు కంపనీలలోను, నౌకా, వాణిజ్య సంస్థలలోనూ, వ్యవసాయంలోనూ విదేశీ పెట్టుబడులదే ప్రముఖ స్థానం బ్రిటిష్, అమెరికన్ ట్రస్టులకు పెద్దపెద్ద ఎస్టేటులున్నాయి.ఆ ట్రస్టులు ఆ భూములను వ్యవసాయ సంస్థలకు రైతులకు కౌలుకిస్తాయి.

ఈనాటివరకు సామ్రాజ్యవాద దేశాలు ఇజ్రాయిల్‌కు యిచ్చిన ఆర్థిక సహాయపు విలువ 6 వందలకోట్ల డాలర్లకు మించింది. అంటే ఇజ్రాయిల్ జనాభాలో తల ఒక్కింటికి 10 వేల మార్కుల చొప్పున విదేశీ పెట్టుబడులు పెట్టబడ్డాయన్నమాట.

సామ్రాజ్యవాద కూటమిలోనున్న ఏఇతర దేశానికికూడా అంత పెద్ద ఆర్థిక సహాయం అందలేదు. ధనాన్ని కుమ్మరించడంద్వారా పశ్చిమ దేశాల గుత్త వ్యాపారులు ఇజ్రాయిల్‌ను మధ్య ప్రాచ్యంలో తమ బల్లెంగా తయారు చేశారు.

వ్యవసాయరుణాలపై ఆస్తివిలువ నిర్బంధం ఎత్తివేసే సూచన

పథకాన్ని రూపొందించినట్టు కేంద్రమంత్రి గురుపాదస్వామి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (యు.ఎన్.ఐ)

అధిక సంఖ్యలో గల చిన్న రైతులకు కౌల్దారులకు, పాలుకు సాగుచేసే వారికి వ్యవసాయ రుణాలు అందుబాటులో ఉండేట్టు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని సిద్ధపరచినట్టు వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి నేడు ప్రకటించారు.

గ్రామీణ రైతాంగంపై రుణభారం విపరీతంగా పెరిగిపోవడం గురించి రాజ్యసభలో సభ్యులు వెలిబుచ్చిన ఆందోళనకు సమాధానమేనని మంత్రి అంగీకరించారు.

రుణాలు ఇవ్వడానికి ఆస్తిమూల్యం మరియు తాకట్టు పెట్టడం ఈ పథకం ఉద్దేశం.

రైతు సంఘటితమైనట్లుగానూ లేదు అని మాత్రమే పరిశీలించి రుణాలు మంజూరు చేయడం ఈగడిచిన కాలంలో అనుసరిస్తున్న పద్ధతి

అన్ని రాష్ట్రాలలోను ఈ పథకాన్ని పరీక్షించేయాలని యోచిస్తున్నట్టు.

వ్యవసాయ రుణాలపై విధిస్తున్న వడ్డీరేట్లను సమర్థవంతమైనవిధంగా నియంత్రించడం సంకల్పించింది. వీలైనంత త్వరలో ఈ పని పూర్తి చేయగలమని మంత్రి రాజ్యాల శాఖలకు హామీ ఇచ్చారు.

పన్నెండు పత్రికా రాతలు. వాటిలో ఈ పథకాన్ని దేశమంతటా అమలుపరచడం జరుగగలదని అయన ప్రకటించారు.

సహకార సంస్థిమధ్య దళారుల పాత్ర నిర్వహించడంవల్ల వడ్డీరేట్లు విపరీతంగా పెరిగిపోయినాయని శ్రీలోక్‌నాథ మిశ్రా అన్నమాట నిజంకాదని మంత్రి ఖండించారు. సహకార సంస్థలే లేకపోతే రిజర్వుబ్యాంకునుండి రుణాలు తెచ్చి తక్కువ వడ్డీరేటుపై రైతులకు ఇవ్వడం సాధ్యపడేది కాదని ఆయన అన్నారు.

సహకార వ్యవసాయ పథకాలు విఫలమైనాయని సభ్యులు చేసిన మర్మకూలూ సరైనదికాదని మంత్రి అన్నారు.

ఈ సంవత్సరం వ్యవసాయానికి కేంద్ర వనిత రుణాలు 800 కోట్లనుండి 900 కోట్లవరకు ఉంటుందని అంచనా వేసినట్లు తెలుపుతూ ఇందులో సగ మట్టుకే ప్రభుత్వం అందించేయగలుగుతుందని ఆయన అన్నారు. కౌలుగల ప్రదేశాలకు అక్షరువరకు సుమారు 650 కోట్ల వ్యవసాయ రుణాలు రైతాంగానికి అందచేయడలచినట్టు ఆయన ప్రకటించారు.

పేద రైతులు తమకు సంబంధించిన కారణంచేత సహకార సంస్థలకు డిరుణ పాకర్యం పొందలేకుండా ఉన్నారని శ్రీ జి. కె. పి. సిన్హా అన్నారు.

సహకార పథకాల అభివృద్ధి సహకార పథకాల పద్ధతిమే అవరోధంగా ఉన్నదని, ఈ పద్ధతిని సవరించాలని శ్రీ అర్జున్ ఆరోరా అన్నారు.

అంజలి
రోజూ మధ్యాహ్నం 12.30 గంటల ఆట
మహామంత్రి తిమ్మరుసు
ఎన్.టి. రామారావు, గుమ్మడి, రేలంగి, ఎస్. వరలక్ష్మి, దేవిక
రేట్లు: 0-50, 1-00, 1-40, 1-80

నేడే చూడండి! నేడే చూడండి!!
చందమామ ఫిల్మ్స్
దొరికితే దొంగలు
నిర్మాత డి ఎల్ నారాయణ
సంగీతం ఎస్. రాజేశ్వరరావు
శ్రీ ఎన్.టి.రామారావు, జమున, గుమ్మడి, రాజశ్రీ, రాజబాబు, రమాప్రభాదేవి
అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-00, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
జిమీందార్

దర్శకత్వం
వి. మధుసూదనరావు
సరోజ్ - సికిందరాబాద్
రోజూ 3 ఆటలు 2-30 6-00 9-30
-దివ్యదత్త ఆర్టిస్ట్

ఆగస్టు 11 శుక్రవారం సాయంత్రం 6-30 గంటలకుగొప్పప్రారంభం

నిండుమనసులు
నిర్మాత యం.జగన్నాధరావు దర్శకత్వం యస్.డి.లాల్
అక్కినేని నాగేశ్వరరావు, జమున, శోభన్‌బాబు, కాంచన, రమాప్రభ, రేలంగి నరసింహారావు, రాజబాబు
ఒకే పర్యాయం
కమల్, రీగల్ హైదరాబాద్ సరోజ్ సికింద్రాబాద్
ఆటల సమయములు:
11-8-67 శుక్రవారం 3 ఆటలు మాత్రమే 6-30, 9-30
అన్ని థియేటర్లలోను అందరి సమయములలోనే అడ్వాన్స్ బుకింగ్ తెరవబడు
మరియు
రామా - పటాన్‌చెరు సుందర్ - కుత్బుల్లాపూర్

నేడే చూడండి!

శేఖర్ ఫిల్మ్స్
భీమావిజయం
కమల్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9.30

17వ సంయుక్త వారం!
పద్మనాభం పద్మప్రియ సమర్పించు
శ్రీ శ్రీ శ్రీ మర్యాదరామన్న
అప్సర - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9.30.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సైకిళ్లు) 89.42 మీ (3355 కిలో సైకిళ్లు)
ఉ: 6.00 నుండి 7-45 వరకు
49.02 మీ (6120 కిలో సైకిళ్లు)
ఉ: 8-00 నుండి 9-00 వరకు
42.02 మీ (7140 కిలో సైకిళ్లు)
మ: 11-45 నుండి 12-05 వరకు
మ: 12-30 నుండి 2-30 వరకు
62.50 మీ (4800 కిలో సైకిళ్లు)
సా: 6-30 నుండి రా: 10-40 వరకు

ఉ: 6-00 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 ఎమ్. సీతారామానుజాచారి: గాత్ర 7-45 సుగంధసంగీత 8-00ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వై. సత్యనారాయణ సితార్ 9-00. వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

11-45 ఉన్నతపాఠశాలలకు 12-0గ ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1-00 మహిళా సమాజంస్త్రీలకార్యక్రమము 1-30 ఆంగ్లములోవార్తలు 1-40 చిత్ర సీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన చిత్రసీమ 2-30 ప్రసార సమాప్తి.

సాం: 5-30 సాయంకాల ప్రకటనలు 5-35 లలిత సంగీతం 5-50 పద్యపఠనం వి. సాంబమూర్తి 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ నుండి మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు 6-30వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగు పాట 7-30 భారత దర్శనం 7-35 చిత్రసీమ 7-45 కాలచక్రం జరుగుతున్న సంఘటనలు 7-55 విరామ సంగీత 8-00 నాటిక (విజయవాడ నుండి రిలే) 8-30 కె. ప్రమీల గాత్ర 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-35 మంగళేశ్ శేషరావు వయోలిన్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన జనగణమన. ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ (900 కిలో సైకిళ్లు)
సా: 5-30 నుండి రా: 10-40 వరకు
శనివారములు మాత్రమే
సా: 5-30 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

[illegible] మీ (840 కిలో సైకిళ్లు)

బుధవారం
9-8-1967

సా: 5-30 నుండి రా: 10-40 వరకు

హైదరాబాద్-బి

238 మీ (1060 కిలో సైకిళ్లు)
మ: 2-00 చిత్రపథి 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగమ సంగీత్ 2-30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2-50 సుగమ సంగీత్ 3-00 ప్రసార సమాప్తి

8-00 కన్నడ కార్యక్రమము 8-15 మరాఠీ లోతలకు 8-30 వై. సత్యనారాయణ: సితార్ 9-00 ఘజల్ 9-15ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలో సైకిళ్లు)

ఉ: 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 బజారువారలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వలె 7-45 హిందీ పాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

11-45ఉన్నతపాఠశాలలకు హైదరాబాద్ నుండి రిలే 12-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా: 5-30 సాయంకాల ప్రకటనలు 5-35 లలిత సంగీతం పద్యపఠనం (హైదరాబాదు నుండి రిలే) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాస్తవ్యాల్యాంధము 6-25 ప్రకటనలు 6-30 పంట సీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగు పాట 7-30 మన ఇరుగు పొరుగు రాజ్యాలు తాయిలాండ్, కంబోడియా ప్రసంగం 7-45 లలిత సంగీతం దిత్తూర్ వి. జయరావు 8-00 పరామర్శ మిహిరుడు నాటిక 8-30 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15ఢిల్లీ నుండి రిలే 9-45 అమృతవర్షిణి 10-30ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.L.E. Editor: Gora Sastry.